మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 31 అక్టోబరు 2024 పేజీలు 8

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** దీపావళి పర్వదినాన్ని జిల్లాలోని ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఈ పండగ ప్రజల జీవితాల్లో మంచిని తీసుకురావడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకాంక్షించారు. గురువారం దీపావళి పండగను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలతో పాటు అధికారులకు, ప్రజాప్రతినిధులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండగ చీకటిని పారద్రోలుతూ వెలుగులు తీసుకు వచ్చే ఈ పండుగ ప్రతి ఇంటా ఆనందాల హరివిల్లుకు వేదిక కావాలని అభిలషించారు. దీపావళి దివ్య కాంతులు ప్రతి ఒక్కరి జీవితంలోనూ శాంతి, శ్రేయస్సు, ఆనందాలను అందించాలన్నారు. చెడుపై మంచి సాధించిన విజయాన్ని దీపావళి సూచిస్తుందని, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. అలాగే జిల్లాలోని ప్రజలు టపాసులు కాల్చే సందర్భంలో అవసరమైన జాగ్రత్తలు, పాటిస్తూ పండగను ప్రతి ఒక్కరు ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కొట్టడం సరికాదు

### - మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**పాలమూరు మేజర్‌న్యూస్:** సామాజిక మాధ్యమాల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్ట్ లు పెట్టారని తమ పార్టీ నాయకుడు వర్ధ భాస్కర్ ను పోలీసులు కొట్టడం భావ్యం కాదని మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకుడు వరద భాస్కర్‌ను వన్‌టౌన్ సిఐ కొట్టాడన్ని నిరసిస్తూ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి నాయకులు బుధవారం మొదటి పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేసారు. వర్ధ భాస్కర్‌ను పరామర్శించడానికి ఇంటికి వెల్లిన నాయకులు అయన ఒంటి పై గాయాలు చూసి ఆయన ఇంటి నుంచి ర్యాలీగా పోలీస్ స్టేషన్‌కు వెల్లి నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామజిక మాధ్యమాల్లో ప్రభుత్వ వ్యతిరేక పోస్ట్‌లు పెట్టినందుకు సిఐ అప్పయ్య స్టేషన్ లో భూతులు తిడుతూ కొట్టినట్లు బాధితుడు వర్ధ భాస్కర్ తెలిపారని చెప్పారు.చట్ట పరిధిలో పని చేయాల్సిన పోలీస్ లు అధికార పార్టీకి అనుకూలంగా పని చేసి పోలీస్ వ్యవస్థకి చెడ్డపేరు తీసుకువస్తున్నారని అన్నారు .ఏదైనా సమస్య వస్తే పిలిచి మాట్లాడాలి కానీ ఇష్టం వచినట్టు కొట్టడం ఏంటి అని ప్రశ్నించారు. అతనికి ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని నీలాదీశారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలో వస్తుందని, చట్టాన్ని అతిక్రమించి పని చేసిన అధికారులపై చర్యలు తప్పవని స్పష్టం చేసారు. వర్ధ భాస్కర్‌నిసిఐ కొట్టిన ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో నేతలు ఆందోళన విరమించారు. నిరసన కార్యక్రమం లో కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఆంజనేయులు, రవి, బీసీ కమిషన్ మాజీ సభ్యులు రాజు సాగర్, కిషోర్, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్ పాల్గొన్నారు.



**కేటీఆర్ ఫోన్ :** పార్టీ నాయకుడు వర్ధ భాస్కర్ ను సిఐ అప్పయ్య కొట్టిన విషయం తెలుసుకొని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్ వర్ధ భాస్కర్‌ను ఫోన్‌లో పరామర్శించారు. ప్రభుత్వ తప్పులని ప్రశ్నిస్తే పార్టీ నాయకులు, కార్యకర్తలను బెదిరిస్తే భయపడవద్దని చెప్పారు. సిఐ పై చట్టప్రకారం ముందుకు వెళ్తామని, ఉన్నతాధికారులతో మాట్లాడుతానని కేటిఆర్ చెప్పారు.

## వరి కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా పారదర్శకంగా జరగాలి

**- ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన మిల్లు లేదా గోదాముకు మాత్రమే వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వానాకాలం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలక్టర్ ఛాంబర్ లో వరి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక నిర్దిష్టమైన గుర్తింపు సంఖ్య ఇవ్వాలని అదే విధంగా కొనుగోలు కేంద్రంలో వచ్చిన ధాన్యపు బస్తాల పై గుర్తింపు సంఖ్య ముద్ర వేయాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ ద్వారా కొనుగోలు కేంద్రం నుండి కేటాయించిన మిల్లు కు గాని గోదాము కు గాని మాత్రమే ధాన్యం తరలించాలని అలా కాకుండా కొనుగోలు కేంద్రం నుండి తమకు ఇష్టం వచ్చిన మిల్లుకు ధాన్యం తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో కనీస మౌలిక వసతులు ఉండాలని తమ యంత్రాలు, తూకం యంత్రాలు అందుబాటులో ఉండాలని సూచించారు. దొడ్డు రకం ధాన్యం తమ శాతం 17, సన్న రకం అయితే 14 శాతం తేమ కలిగి ఉండాలని సూచించారు. పంట కోతల ప్రారంభం కాగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, మార్కెటింగ్ శాఖ అధికారి స్వరణ్ సింగ్, డి.యం. ఇర్ఫాన్, డి.పి యం అరుణ తదితరులు పాల్గొన్నారు.



## రైస్ మిల్లర్లు సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాలి

**- జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్**



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రైస్ మిల్లర్లు ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ ను పౌరసరఫరాల కార్పొరేషన్ కు సమర్పించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో వరి ధాన్యం కొనుగోలు పై మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే మిల్లర్లు కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్లను సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం మిల్లర్లను నాలుగు రకాలుగా విభజించడం జరిగిందని అందులో గతంలో ఎలాంటి బకాయిలు లేని మిల్లర్లు 10 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుంది అన్నారు. రెండవ రకం మిల్లర్లు గత బకాయిలతో పాటు పెనాల్టీ ఉన్నవారు 20 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ అందించాలన్నారు. మూడవ రకం మిల్లర్లు 100 శాతం బకాయిలు చెల్లించి 25 శాతం పెనాల్టీ

మిగతా 2లో

## ఏర్పాట్లపై నిర్లక్ష్యం చేయవద్దు

**- శ్రీ కురుమూర్తి స్వామి జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్ :** నవంబర్ 2 నుంచి ప్రారంభం కానున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులు అలసత్వం వద్దని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తెలిపారు.బుధవారం జాతర మైదానంలో వివిధ శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సాధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు.జాతరకు వచ్చే భక్తులకు అంటు రోగాలు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.జాతరలో ఆరోగ్య ఉప కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.జాతరకు తరలివచ్చే భక్తులకు మంచినీటి ఇబ్బందులు, పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు.కొండ దిగువన బారికెడ్లను ఏర్పాటు చేసి క్యూలైన్లలో భక్తులు వెళ్లేలా చూడాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు ఆ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. శాంతి భద్రతలపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి భక్తులు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో సీసీ కెమెరాలతో పర్యవేక్షించాలన్నారు. ఈసారి జాతరలో 100కు పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు అడిషనల్ ఎస్పీ రాములు కలెక్టర్ కు తెలిపారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో బ్రహ్మోత్సవాలను



మిగతా 2లో

## రైస్ మిల్లర్లు సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

పెండింగ్ ఉన్నవారు 25 శాతం పెనాల్టీ లేదా 25 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే నాలుగో రకం మిల్లర్లు డిఫాల్టర్లుగా ఉన్నవారికి ధాన్యం కేటాయించబడదని కలెక్టర్ తెలియజేశారు. రైస్ మిల్లర్ల అసోసియేషన్ అభ్యర్థన మేరకు మిల్లర్లకు అదనపు మిల్లింగ్ చార్జీలు కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. దొడ్డు రకం ధాన్యానికి క్వింటాలకు రూ.30/- అలాగే సన్న రకానికి రూ. 40/- చెప్పన అదనపు మిల్లింగ్ చార్జీలు అందించడం జరుగుతుందని, మిల్లర్లకు కేటాయించగా మిగిలిన ధాన్యాన్ని ఇంటర్మీడియట్ గోదాములలో భద్రపరచడం జరుగుతుంద న్నారు. మిల్లర్లు అందరూ వరి ధాన్యం కొనుగోలుకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యాన్ని సేకరించాల న్నరు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీనారాయణ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి, అందరు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## ఏర్పాట్లపై నిర్లక్ష్యం చేయవద్దు

(మొదటి పేజీ తరువాయి)

విజయవంతం చేద్దామన్నారు.అనంతరం జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారుల నుంచి వివరణ కోరారు.అక్కడి నుంచి నేరుగా అన్నదాన సత్రాన్ని, మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. జాతరమైదానంలో కాలినడకన ఏర్పాట్లను పరిశీలిస్తూ స్వామివారి కోనేరు వద్దకు చేరుకొని అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పాత కోనేరు నుండి స్వామివారి కొండపై కి చేరుకొని అక్కడ నిర్మిస్తున్న మరుగుదొడ్లను పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిపిఓ పార్థసారథి, దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి సీఐ రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు ,పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాక్రీడా పోటీలకు దుప్పల్లి విద్యార్థులు ఎంపిక



**మదనపురం మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లా క్రీడా పోటీలకు దుప్పల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించి పాఠశాల తరఫున అలియా, అంజలి ఉమ్మడిజిల్లా కబడ్డీ పోటీలకు ఎంపిక కాగా, కోకో పోటీలకు మహేశ్వరి ఎంపికైనట్లు చెప్పారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఫిజికల్ డైరెక్టర్ ఈశ్వరమ్మను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మూలే ఆంజనేయులు, ఇస్సాకు పాషా, శ్రీనివాసులు, పాండురంగ, రమేష్ గౌడ్, నాగేశ్వర్, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ పోటీలకు పయనమైన పియు క్రీడా జట్టు



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** బుధవారం క్రిష్టి యూనివర్సిటీ చెన్నై కి బయలుదేరిన పాలమూరు విశ్వవిద్యాలయ పురుషుల బాస్కెట్ బాల్ జట్టు ను రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి అభినందించారు . ఈనెల 1 నుండి 5 వరకు నిర్వహించే క్రీడల్లో పాల్గొంటారు .లో సౌత్ జోన్ పోటీలలో పాల్గొని విశ్వవిద్యాలయ ఖ్యాతిని చాటి ,దేశవ్యాప్తంగా మంచి పేరు తేవాలని అన్నారు. పియు పీడీ డా శ్రీనివాస్ , పిఈటీ ఇలియాస్ క్రీడాకారులకు సూచనలు చేశారు.

## అసెంబ్లీ స్పీకర్‌ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా సెక్రెటరీ కలిశామని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సంపత్ సంపత్ కుమార్ తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ లో కత ల్, కృష్ణయ్య గౌడు తదితరులు పాల్గొన్నారు.

# ఒక స్వప్నం ఫలించిన రోజు -ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**- వచ్చే విద్యా సంవత్సరం నుంచి మూడు బ్రాంచ్ లతో ఇంజనీరింగ్ తరగతులు ప్రారంభం - వీసీ ఆచార్య శ్రీనివాస్**

**- వచ్చే విద్యాసంవత్సరం తరగతులు ప్రారంభం అవుతాయి**

**- పియులోని ఇంజనీరింగ్ కళాశాలలో మన మహబూబ్ నగర్ విద్యార్థులకు అధిక సంఖ్యలో సీట్లు రావాలి**




**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** ఒక స్వప్నం ఫలించిన రోజు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పాలమూరు యూనివర్సిటీ కి ఇంజనీరింగ్ మరియు లా కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించినందుకు పాలమూరు యునివర్సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాలమూరు యూనివర్సిటీ కి నాకు తల్లి బిడ్డకు ఉన్న పేగు బంధం అని, 2012 లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న వేళ నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతున్న పాలమూరు యూనివర్సిటీ కి నిధులు మంజూరు విషయంలో నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి యూనివర్సిటీ కి రప్పించే ప్రయత్నం లో ఇక్కడ ఉన్న విద్యార్థులు, యూనియన్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి కూలంకుషంగా చర్చించి సంవత్సరంలో 364 రోజులు ఉద్యమం చెద్దాం కానీ, ఒక్క రోజు ఉద్యమం ఆపి ముఖ్యమంత్రికి సహకరిస్తే, మన యునివర్సిటీ కి నిధులు మంజూరు చేసుకొనే అవకాశం ఉంటుంది అని ఒప్పించి, ముఖ్యమంత్రి సభలో ఎలాంటి అలజడి చేరకుండా క్రమశిక్షణతో నాటి సభను విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఆరోజు ఎంతో విలువైన 18 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి విడుదల చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. పాలమూరు యూనివర్సిటీ ఏ ఒక్కరి కృషి ఫలితమో కాదని, అందరి సమిష్టి కృషి అని, పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధి వెనుక ఒక వ్యక్తి లేదని , ఒక శక్తి ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆశీర్వాదం, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశ్శీస్సులతో నేడు పాలమూరు యూనివర్సిటీ ఈ స్థాయికి చేరుకుందని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరి సహాయం సహకారాలు అందించడం ద్వారానే ఇది సాధ్యమయింది అని ఆయన స్పష్టం చేశారు. ఈరోజు ఎంతో సుదినం అని, మన పాలమూరు యూనివర్సిటీ లో నూతనంగా ఇంజనీరింగ్ మరియు లా కళాశాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. విద్యార్థులను ఇక్కడ కు రప్పించడం లో ఒక మంచి ఉద్దేశం దాగి ఉందని, ఎంత దూరం ప్రయాణం చేయాలన్నా, తొలి అడుగు తోనే ప్రయాణం ప్రారంభం అవుతుందనే నిజాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని, ఇక్కడ వచ్చిన విద్యార్థులు కనీసం 10 శాతం మందికి అయినా ఈ పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాలలో సీటు సాధించాలని ఒక లక్ష్యం నిర్దేశించుకొని, ఇదే యునివర్సిటీలో మీ భవిష్యత్తు ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని, అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి అని ఆయన సూచించారు. ప్రముఖ ఐటిఐ లతో టై అప్ అయ్యి పాలమూరు యూనివర్సిటీని ప్రపంచంలోనే ప్రఖ్యాత విశ్వవిద్యాలయం గా రూపొందించుకొందాం అని , ఎన్నో కొత్త కొత్త ఆవిష్కరణలకు పాలమూరు యూనివర్సిటీ చిరునామా గా మార్చుకుందామని ఆయన చెప్పారు. వీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ ,వచ్చే సంవత్సరం నుంచి మూడు బ్రాంచ్ లతో ఇంజనీరింగ్ తరగతులు ప్రారంభిస్తామని, నాణ్యమైన విద్యను అందించడం లో రాజి పాడబొమని, అత్యున్నత యూనివర్సిటీ గా తీర్చి దిద్దుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, మారే పల్లి సురేందర్ రెడ్డి, రిజిస్ట్రార్ మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, పురపాలక కౌన్సిల్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పాలమూరు యూనివర్సిటీ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతంకై సైనికుల కృషి చేయాలి

## : బిజెపి రాష్ట్ర కార్యా వర్గ సభ్యులు అందే బాబయ్య



**అమరచింత, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ బలోపేతంకై కార్యకర్తలందరూ సైనికుల కృషి చేయాలని మక్తల్ నియోజకవర్గం బిజెపి పార్టీ సభ్యత్వాల ఇన్చార్జి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబాయ్య కోరారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలో బీజేపీ మండల నాయకుల విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, సందర్శించి బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి హాజరయ్యారు. బిజెపి పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు పార్టీ సభ్యత్వాలను విస్తృతంగా చేయాలని అందే బాబాయ్య, బంగ్లా లక్ష్మీకాంత రెడ్డి లు కార్యకర్తలకు కోరారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలోని బూతు స్థాయి కార్యకర్తలందరూ ప్రతి బూతు నుంచి 200 మందికి పైగా సభ్యత్వాలను చేయాలని వారు సూచించారు. బూత్ స్థాయి అధ్యక్ష కార్యదర్శులు అందరూ సమిష్టిగా ఉండి ప్రతి ఇంటింటిని తిరిగి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ కొత్తగా సభ్యత్వాలను తీసుకోవాలని కార్యకర్తలకు వారు సూచించారు. రాబోయే స్థానికల ఎన్నికల వరకు పార్టీని బలోపేతం చేసి గ్రామాలలో గాని, మున్సిపాలిటీలో గాని బిజెపి జెండాలను ఎగరవేసేటట్లు కృషి చేయాలని అందే బాబయ్య కోరారు. అనంతరం అమరచింత మండల కేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయ ప్రాంగణంలోని ఫంక్షన్ హాల్ లో శ్రీ కురుమూర్తి స్వామికి సమర్పిస్తున్న పట్టు వస్త్రాల తయారీ మగ్గాన్ని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్, జిల్లా నాయకులు మేర్వ రాజు, నరాల నారాయణ, అశోక్ కుమార్, మండల నాయకులు విజయ యాదవ్, రూరల్ అధ్యక్షుడు హరీష్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరంకుశత్వంతో పాలన సాగిస్తున్న కేంద్ర ప్రభుత్వం

## : సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



**అమరచింత, మేజర్ న్యూస్:** దేశంలో మతవిద్వేషాలను రెచ్చగొడుతూ నిరంకుశత్వంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ఆరోపించారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలోని మస్తీపూర్ క్రాస్ రోడ్డు లో ఉన్న మినీ ఫంక్షన్ హాలులో సిపిఎం పార్టీ మండల మూడో మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు సిపిఎం మండల నాయకులు ఆర్ఎన్. రమేష్, బి. వెంకటేష్ లు అధ్యక్షత వహించిన మహాసభలో జాన్ వెస్లీ మాట్లాడుతూ దేశంలో ప్రజా సంక్షేమ పథకాలను విస్మరించి కేంద్ర ప్రభుత్వం నిరంకుశత్వంగా గత దశాబ్ది కాలం నుంచి అధికారం చలాయిస్తుందని విమర్శించారు. సమాజంలో అసమానతలు ఉండాలని పెట్టుబడుదారి విధానం యొక్క సహజ లక్షణమని ఆయన పేర్కొన్నారు. మతోన్మాదాన్ని, ఆర్థిక సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఎన్ని నిర్బంధాలు వచ్చిన ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. బిజెపి పాలనలో చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థలు నిర్వీర్యం అయ్యావని, అన్ని వ్యవస్థలోకి రాజకీయ జోక్యం పెరిగి విజ్ఞాన శాస్త్రం వెనుకకు వెళుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచానికి ఉత్పత్తిదారు ఆర్థిక వ్యవస్థగా ఉన్న దేశాన్ని దిగుమతులపై ఆధారపడి వినియోగదారి ఆర్థిక వ్యవస్థగా బిజెపి ప్రభుత్వం మార్చిందని ఆయన విమర్శించారు. ఐక్యరాజ్యసమితి సహ అనేక అంతర్జాతీయ సంస్థలు దేశతిరోగమనాన్ని ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్న బిజెపి పాలకులు నిరంకుశ్వతంగా పాలన సాగిస్తున్నారని ఆయన విమర్శించారు. బిజెపి విధానాలపై ప్రాంతీయ పార్టీలు మేలుకొనుకపోతే భవిష్యత్తు పరిణామాలు తీవ్రంగా ఉంటాయని జాన్ వెస్లీ హెచ్చరించారు. వర్తమాన ప్రపంచానికి కమ్యూనిస్టు పార్టీల అవసరమెంతో ఉందని ఆయన అన్నారు. అంతరాలు లేని సమాజం కోసం నిరంతరం పరితపిస్తున్న కమ్యూనిస్టు ఉద్యమాలకు ప్రజలందరూ సహకరించి ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బార్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మహమూద్, ఎస్. రాజు, అజయ్, బుచ్చన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత ఐక్యవేదిక కమిటీలో అచ్చంపేటకు చెందిన దాశపత్ర శకుంతలకు చోటు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** జాతీయ చేనేత ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీలో నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల కేంద్రానికి చెందిన పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు దాస పత్రి శకుంతలని రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా అన్యమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ జాతీయ చేనేత ఐక్యవేదిక ద్వారా చేనేత కార్మికుల పరిరక్షణ కోసం వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికలకు సహకరించిన చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ మరియు పద్మశాలి సంఘం నాయకులకు, మహిళా సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## రుద్రారంలో బూట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశానుసారం నిన్న బుధవారం మండల పరిధిలోని రుద్రారం ప్రాథమిక పాఠశాలలో' 'ఉచిత బూట్లు' పంపిణీని, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్, అచ్చన్న అంజయ్య, కురువ వెంకటేష్, కురువ బీరన్న, నర్సింలు, వెంకటేశ్వర రెడ్డి, ఆంజనేయులు, సాయిలు, రవీందర్ గౌడ్ ప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా డీఎన్ఆర్



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** పేద కుటుంబాలకు అండగా మాధారం మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి (డీఎన్ఆర్) కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పులిమామిడి శ్రీశైలం అన్నారు. బుధవారం మండలంలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన పోలే జంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. దాంతో ఆ కుటుంబానికి అండగా ఉండాలని మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000/-, అదేవిధంగా గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరెడ్డి వెంకట్ రెడ్డి రూ2000/- మొత్తం రూ 7000/- బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరెడ్డి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు పాయిళ్ళ గోపాల్, నాయకులు పులిమామిడి శ్రీశైలం, రమేష్ గౌడ్ ప్రభాకర్, రాఘవేందర్, నిరంజన్, పీ. లక్ష్మయ్య, ఏ.లక్ష్మయ్య, జంగయ్య, గిరి, కాశయ్య, శేఖర్ రెడ్డి, అర్జున్ , అనిల్, భరత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఎన్యుమరేటర్లకు శిక్షణ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ హాల్లో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఎ న్యుమరే టర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్ తాసిల్దార్ తిలక్ రెడ్డి ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ ఎంపీ ఈవో జాకీర్ హుస్సేన్ ఆయా గ్రామాలకు గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట ఆర్డీవోగా రామచంద్ర



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నూతన ఆర్డీవోగా రామచంద్ర గద్వాల నుండి నారాయణ పేటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. గతంలో 2022 నుండి ఇక్కడ ఆర్డీవో గా పని చేసిన ఆయన బదిలీపై గద్వాలకు వెళ్లడంతో తిరిగి గద్వాల నుండి నారాయణపేటకు ఇటీవలే బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన కలెక్టర్ ను కలిసిన అనంతరం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏవో వెంకటేష్, డిటి బాలరాజు లతోపాటు ఆర్డీవో కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన విధి విధానం ద్వారానే మిల్లర్లకు వరి ధాన్యం సరఫరా

### - అదనపు కలెక్టర్ కే సీతారామారావు



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రైస్ మిల్లర్లు ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ ను పౌరసరఫరాల కార్పొరేషన్ కు సమర్పించాల్సి ఉంటుందని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు పై నూతన విధివిధానాలపై అవగాహన సమావేశాన్ని మిల్లర్లతో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కే సీతారామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 27 ద్వారా తీసుకొచ్చిన నూతన విధివిధానాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే మిల్లర్లు కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్లను సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం మిల్లర్లను నాలుగు రకాలుగా విభజించడం జరిగిందని అందులో గతంలో ఎలాంటి బకాయిలు లేని మిల్లర్లు 10 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుంది అన్నారు. రెండవ రకం మిల్లర్లు గత బకాయిలతో పాటు పెనాల్టీ ఉన్నవారు 20 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ అందించాలన్నారు. మూడవ రకం మిల్లర్లు 100 శాతం బకాయిలు చెల్లించి 25 శాతం పెనాల్టీ పెండింగ్ ఉన్నవారు 25 శాతం పెనాల్టీ లేదా 25 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే నాలుగో రకం మిల్లర్లు డిఫాల్టర్లు గా ఉన్నవారికి ధాన్యం కేటాయించబడదని అదనపు కలెక్టర్ తెలియజేశారు. రైస్ మిల్లర్ల అసోసియేషన్ అభ్యర్థన మేరకు మిల్లర్లకు అదనపు మిల్లింగ్ చార్జీలు కూడా అందజేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ అన్నారు. దొడ్డు రకం ధాన్యానికి క్వింటాలకు రూ.30/- అలాగే సన్న రకానికి రూ. 40/- చెప్పన అదనపు మిల్లింగ్ చార్జీలు అందించడం జరుగుతుందని, మిల్లర్లకు కేటాయించగా మిగిలిన ధాన్యాన్ని జిల్లాలోని గోదాములలో భద్రపరచడం జరుగుతుందన్నారు. మిల్లర్లు అందరూ వరి ధాన్యం కొనుగోలుకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యాన్ని సేకరించాలన్నరు. రైస్ మిల్లర్లు తప్పనిసరిగా సన్న రకం, దొడ్డు రకం వరి ధాన్యాన్ని దిగుమతులు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే 127 ప్రారంభం చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని వసతులను కల్పించడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా వరి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు మిల్లర్లు పూర్తిస్థాయిలో జిల్లా యంత్రాంగానికి సహాయ సహకారాలను అందించాలని ఆయన సూచించారు. సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్సీఐకి అందజేసే ప్రక్రియను మిల్లర్లకు రాష్ట్ర ప్రభుత్వం విధించిన గడువు నేటితో ముగిసిందని, అందుకు మిల్లర్లు పెండింగ్ లో ఉన్న సీఎంఆర్ ను వెంటనే అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లై రాజేందర్ , జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, అందరు రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి : తహశీల్దార్ పాండునాయక్



**లింగాల,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే యందు ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాని తహలీల్దార్ పాండునాయక్, ఎంపిడివో ఆంజనేయులు సూచించారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వే నిర్వహణపై సిబ్బందికి ఇచ్చిన శిక్షణా కార్యక్రమంలో పలు సూచనలు సలహాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబరు 6 నుండి చేపట్టబోయే ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో సామాజిక, ఆర్థిక ,విద్య, రాజకీయ, కుల ,ఉద్యోగ వివరాలకు స్థితిగతులను ప్రజల నుంచి సేకరించిన ప్రతి సమాచారాన్ని పకడ్బందీగా డేటా ఎంట్రీలో అనుసరించాల్సిన అంశాల,సేకరించే విధానాన్ని గూర్చి అవగాహన కల్పించారు. మండలంలో దాదాపుగా 10 వేల ఇండ్లు ఉన్నట్లు ఆయా గ్రామాలలో ఇండ్లను బట్టి సర్వే సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సర్వే చేసిన ప్రతి ఇంటికి స్టిక్కర్లను అతికించాల్సి వుంటుందని తెలిపారు. సర్వే సిబ్బందికి సర్వేకు సంబందించిన అన్ని రకాల వస్తు సామాగ్రిని కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వేలో వివరాల సేకరణ నమోదు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా సజావుగా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చంద్ర శేఖర్, వివిధ శాఖల అధికారులు, పంచాయితి కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు,ఎన్యూమరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయకాంతరావు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో ఈ నెల 29న సంగబండ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల 14 సంవత్సరాల లోపు బాలికలకు 10 కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలను సంగబండ నుండి నేరడగం రోడ్డులో నిర్వహించి సైకిలింగ్ పోటీలలో ప్రథమ ,ద్వితీయ స్థానం పొందిన అర్చన, లాస్యను, అలాగే 23 సంవత్సరాల లోపు మహిళా విభాగంలో ఎన్. శ్రీలత పిఈటి ప్రథమ స్థానం, కే .నందిని ద్వితీయ స్థానం పొంది రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కోచ్ విశ్రాంత పీఈటి బి.గోపాలం, పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ బుధవారము విలేకరుల సమావేశంలో తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, మా క్రీడాకారిణులు జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించడానికి వారికి మంచి పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని, క్రీడాకారులకు అన్ని రకాలుగా సహాయ సహకారం అందిస్తానని ,ప్రస్తుతము మా పాఠశాల విద్యార్థులకు బి.గోపాలం విశ్రాంత పీఈటి కోచ్ ప్రతిరోజు ఉదయం సాయంత్రం అన్ని క్రీడల్లో ఉచితంగా మెరుగైన శిక్షణ ఇస్తున్నారని ,గత సంవత్సరం కూడా గోపాలం శిక్షణ ఇచ్చినందుకు మా పాఠశాల గత సంవత్సరం 2023 గురుకులల జోనల్ క్రీడల్లో ఛాంపియన్షిప్ సాధించిందని ఆనందాన్ని వ్యక్తపరుస్తూ గోపాలం కు కృతజ్ఞతలు తెలియజేశారు. సైకిలింగ్ కోచ్ బి.గోపాలం మాట్లాడుతూ నవంబర్ 4 నుండి 6 వరకు జనగామ జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలలో నారాయణపేట జిల్లా నుండి 44 మంది బాలబాలికలు పాల్గొంటున్నారని ,వారికి ఉచితంగా క్రీడా దుస్తులను, హెల్మెట్స్ ను సొంత ఖర్చులతో అందిస్తున్నానని ఆయన తెలిపారు.ప్రిన్సిపల్ చంద్రకళ మాట్లాడుతూ మా పాఠశాల నుండి జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారిణులను అభినందిస్తూ,కృషి చేస్తున్న పీఈటీలు శ్రీలత, వేదవతిని ప్రిన్సిపల్ చంద్రకళ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, ఉపాధ్యాయ బృందము విద్యార్థులు అభినందించారు.

# మద్దూరు మండలం జర్నలిస్టుల నూతన కమిటీ ఎన్నిక



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు మండల కేంద్రంలో నూతన జర్నలిస్టు యూనియన్ ని ఎన్నుకోవడం జరిగింది. బుధవారం రోజు మద్దూరు మండల జర్నలిస్టులు టియుడబ్ల్యూజే (ఐజేయు)ఆధ్వర్యంలో ప్రథమ మహాసభ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దూరు మండలం జర్నలిస్ట్ యూనియన్ ని ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షులుగా పిలగంట్ల విజయ్ (మన తెలంగాణ) ప్రచార కార్యదర్శి గా సూర్య విలేఖరి నిడ్జింత విజయ్ కుమార్,ఉపాధ్యక్షులుగా అతిక్, సాయప్ప, వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా బొబ్బిలి నారాయణ రెడ్డి (నమస్తే తెలంగాణ) కార్యదర్శులుగా పవన్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా నూర్ మహమ్మద్ మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణపేట జిల్లా టియుడబ్ల్యూ(ఐజేయు) అధ్యక్షులు నారాయణరెడ్డి హాజరై మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రిడేషన్ మరియు హెల్త్ కార్డు, రైల్వే పాసు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాలు, ఇన్సూరెన్స్ వంటి వాటి పై ప్రతినిత్యం ఈ సంఘం పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. సీనియర్ జర్నలిస్ట్ అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారిదిగా జర్నలిస్టులు ప్రతినిత్యం పోరాటం చేస్తున్నారని కానీ జర్నలిస్టులకు మాత్రం ఎలాంటి రక్షణ లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రధాన కార్యదర్శి శివశంకర్, రాష్ట్ర డిజిటల్ మీడియా కార్యవర్గ సభ్యులు రఘు, జిల్లా కోశాధికారి మధు, జిల్లా కార్యవర్గ సభ్యులు షబ్బీర్ , షఫీ, మద్దూరు మండల జర్నలిస్టులు మరియు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

గురువారం
31 అక్టోబరు 2024

## ఉచిత ఎముకల మరియు కీళ్ళ వైద్య శిభిరం

**నారాయణపేట మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో పిఎస్ సునంద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో 3వ తారీఖు ఆదివారం రోజు ఉదయం 9 గం?ల నుండి మధ్యహ్నాం 12 గం?ల వరకు గ్రామ పంచాయతి కార్యాలయంలో ఉచిత ఎముకల మరియు కీళ్ళ వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు డా ? యం ప్రసాద్ శెట్టి ఆర్థ్రోస్కోపిక్ సర్జన్ ఎముకలు , కీళ్ళు , నడుము నొప్పి మరియు నరముల వ్యాధి నిపుణులు డా, టి . దీపిక శెట్టి వైద్య బృందం పాల్గొంటున్నట్లు తెలిపారు. 3500 రూపాయలు గల బియండి పరీక్ష, డాక్టర్ కన్సల్టెన్సీ ఫీజు, మందులు ఇవ్వబడు తునని కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తలుపునూరు గ్రామంలో 2005-2006 సంవత్సరంలో ఏడవ తరగతి చదువు కున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆనాటి మిత్రులందరు కలిసి అప్పటి అనుభవాలను, సంతోషాలను, ఒకరితో ఒకరు పంచుకున్నారు. అప్పుడు వారికి చదువు చెప్పిన గురువులను పిలిచి శాలువా, పూలమాలలతో సత్కరించారు. అందరూ తమ బాల్య గుర్తులు గురించి మాట్లాడుతూ 18 సంవత్సరల వెనక్కి వెళ్లి నట్టు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు నరేందర్, శంకర్, ఎల్ల స్వామి, లక్ష్మీనారాయణ, జ్యోతి, రవీంద్ర, తిరుపతమ్మ పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్న విద్యార్థినిలు విద్యార్థులు వాళ్ళ యొక్క ప్రస్తుత పరిస్థితి, సంతోషాలను, కష్టసుఖాలను ఒకరితో ఒకరు పంచుకొని సాయంత్రం వరకి చాలా ఆనందంగా గడిపారు.

## క్రీడల్లో యువత రాణించాలి



**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామీణ స్థాయిలో యువత క్రీడల్లో రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుతా రెడ్డి,మాజీ వైస్ యంపిపి నారాయణ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని అంబటి పల్లి గ్రామంలో దీపావళి పండుగను పురస్కరించు కొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి ఏపీఎల్ సీజన్- 4 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ శారీరక దారుఢ్యానికి మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. గెలుపు ఓటములు సహజమని ప్రశాంతమైన వాతావరణంలో పోటీలు జరిగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,క్రీడాకారులంతా క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసాన్ని శారీరక ఆరోగ్యాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవిశంకర్, ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ జనార్ధన్, సాయి రెడ్డి, భాష, ప్రసాద్, లక్ష్మణ్ సాగర్, బాలరాజు, చంద్ర గౌడ్, లింగస్వామి, బక్కయ్య, చిన్నకాశన్న ,సత్యనారాయణ, నిరంజన్, రాజు, హేమ్లు, కృష్ణారెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలంపాడు రిజర్వాయర్‌లో చేప పిల్లలను వదిలిన మాజీ వైస్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని ర్యాలంపాడు గ్రామంలోని నెట్టెంపాడు ఎత్తిపోతల ఫేస్ 2 ర్యాలంపాడు ప్రాజెక్ట్ లో 8 లక్షల 68 వేల చేప పిల్లలను వదలడం జరిగింది.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్ని వర్గాల ప్రజలను కాపాడుకునే ప్రభుత్వం మరియు కుల వృత్తులు అంతరించిపోకుండ అన్ని వృత్తులను అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి ఏఈఈ వెంకట్రామి రెడ్డి, జేఈ గణేష్, మాజీ సర్పంచ్ తిమ్మప్ప, మత్స్యకార సంఘం నాయకులు నర్సింహులు, గోవిందు, చిన్న నర్సింహులు గౌడ్, నర్సింహులు, రాముడు పాల్గొన్నారు.

# ఇదేం త్రాగునీరు...?






### - మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో త్రాగునీరు కలుషితమా...!
### - రోగులకు, గర్భిణీలకు చిన్నపిల్లలకు అపరిశుభ్రతనే త్రాగునీరు...!
### - రోగులకే కదా... డాక్టర్లకు కాదు కదా..!



**వనపర్తిటౌన్, మేజర్ న్యూస్ :** ప్రాణానికి సుస్త్ చేస్తే ఆస్పత్రికి వచ్చి ట్రీట్మెంట్ తీసుకుంటాం.. ట్రీట్మెంట్ అందించే ప్రదేశంలోనే కలుషితమైన నీరు తాగి ఉన్న వ్యాధులతో కాకుండా మరికొన్ని వ్యాధులు ప్రబలవుతున్నాయని రోగులు వారి నాయకులు ఆరోపిస్తున్నారు. బుధవారం మాత శిశు సంరక్షణ ఆస్పత్రిలో తాగునీరు అందించే ప్రదేశం అంతా అపరిశుభ్రంగా దర్శనమిస్తోంది. రోగులకు గర్భిణీలకు, బాలింతలకు, చంటి పిల్లలకు త్రాగునీరు కావాలంటే ఆ అపరిశుభ్రతమైన వాతావరణంలోనే వాటర్ తీసుకునే దుస్థితి నెలకొంది. ఆ త్రాగునీరు సామాన్య జనాలు తప్ప మరెవరు త్రాగరు అందుకేనేమో ఇంత నిర్లక్ష్యంగా వైద్యుల వ్యవహరిస్తున్న తీరు.

***-కలెక్టర్ సందర్శిస్తే తప్ప కనిపించని సూపరిడెంట్ పర్యవేక్షణ...!***

జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మాతా శిశు సంరక్షణ ఆసుపత్రి సందర్శిస్తే తప్ప ... మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని పర్యవేక్షించడంలో సూపర్డెంట్ దూరం అని చెప్పాలి. మాత శిశు సంరక్షణ కేంద్రంలో రోగులు, గర్భిణీలు, బాలింతలు చంటి పిల్లలు వైద్య నిమిత్తం కోసం వచ్చే బాధితులు వారి సహాయకులు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదు. సరేనా డైట్ ఇవ్వడంలో, రోగులపట్ల వైద్య సిబ్బంది పనితీరు సరిగ్గా లేదని బాధితులు చెప్పుకొచ్చారు. సెక్యూరిటీ గార్డులు, ఆస్పత్రిలో పారిశుద్ధ్య కార్మికులు గర్భిణీలను, బాలింతలను, వారి సహాయకులను ఇష్టానుసారంగా అకారణంగా దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సామాన్య ప్రజలకు ప్రభుత్వ హాస్పిటల్ పై నమ్మకాన్ని రోజురోజుకు సన్నగిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత అధికారులు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని నాణ్యతమైన వైద్యం అందించాలని కోరుతున్నారు. వేచి చూడాలి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఎంతవరకు అరికడతారన్నది.

## వైద్య సేవలతో పాటు సంగీత సాహిత్యంలో ప్రావీణ్యం ఉన్న డాక్టర్ రవిశంకర్ గౌతమి స్వర్ణ నంది అవార్డు

### - జాతీయస్థాయిలో సంగీత సాహిత్యంలో ఉత్తమ పురస్కారం డాక్టర్ - హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు



**కొత్తకోట మేజర్ న్యూస్ :** వైద్య సేవలో ప్రావీణ్యం పొంది ప్రజలకు ఉత్తమ సేవలందించడమే కాకుండా సంగీత సాహిత్యరంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డాక్టర్ రవిశంకర్ కు జాతీయస్థాయిలో ఉత్తమ పురస్కారం లభించింది. కె.ఎన్.డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వరమధురిమ కల్చరల్ వారి జాతీయస్థాయి విశ్వవిఖ్యాత కీర్తి పురస్కారాలలో భాగంగా హైద్రాబాద్ త్యాగరాయ గానసభలో సంగీత సాహిత్యంలో ప్రతిభ ప్రావీణ్యం చూపిన డాక్టర్ రవిశంకర్ కు గౌతమి స్వర్ణ నంది 2024 అవార్డును అందించి ఘనంగా సత్కారించటం జరిగినది. డాక్టర్ గా సేవలందించడమే కాకుండా సంగీత సాహిత్యాల్లో ప్రతిభా పాటవాలు చాటుతున్న రవిశంకర్ అట్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రవి శంకర్ వైద్యరంగం తోపాటు సంగీతం సాహిత్య రంగాలలో ప్రతిభ కనపరుస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. విభిన్న రంగాలలో ప్రతిభ చాటడం తోపాటు వారి సేవలను గుర్తించిన కే.ఎన్.డి చారిటబుల్ ట్రస్ట్ వారు డాక్టర్ రవిశంకర్ ని ఘనంగా సత్కరించి స్వర్ణనంది అవార్డు అందజేశారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అవగాహణ : ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నవంబరు 6 నుంచి 27 వరకు చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులసర్వేపై మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అధ్యక్షుతన పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, వీవోఎలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ. గ్రామాల్లో వార్డుల ప్రకారం ఇండ్ల జాబితను నవంబరు 1 నుంచి 3 వరకు పూర్తి చేయాలని అన్నారు. ఎన్యూమరేటర్లు నవంబరు 6 నుంచి 27 వరకు ప్రతి ఇంటికి తిరిగి సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రభుత్వం ఆదేశించిన పలు అంశాలపై సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందిగా నిర్వహించాలని సూచించారు. నిర్వహించిన సర్వేను ఆన్ లైన్లో నమోదు చేయాలని ఎన్యూమనేటర్లకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునిత, డిప్యూటీ తహసీల్దార్ విద్యాధరి రెడ్డి , ఎంపీవో వెంకటేష్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ రితిష్ ఏపీఎం బాలచందర్, ఏపీవో లక్ష్మయ్య, ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ రవినాయక్, పంచాయతీ కార్యదర్శులు, సీసీలు, వీవోఎలు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక బలన్మరణానికి కారణమైన బండ్ల రాజశేఖర్ రెడ్డినీ తక్షణమే అరెస్ట్ చెయ్యాలి

### - ఎంఎస్పి జిల్లా కన్వీనర్ ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అద్యక్షులు ఐజ రాజు మాదిగ
### - ధన, కుల అహంకారం నుండి బడుగు బలహీన వర్గాలకు రక్షణ కల్పించాలి
### - చట్టం కొందరి చుట్టం కాదు, అందరికీ సమానమే అన్నది అధికారులు నిరూపించాలి



**ఐజ మేజర్ న్యూస్ :** బుధవారం శాంతి నగర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రెస్ నోట్ ద్వారా ఎస్పి జిల్లా కన్వీనర్ ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు ఐజ రాజు మాదిగ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్జారం గ్రామానికి చెందిన మైనర్ బాలిక బలన్మరణాంకి పాల్పడి దాదాపుగా 10రోజులు కర్నూలు హాస్పిటల్ లో చావు బ్రతుకుల మధ్య పోరాటం చేసి చివరకి చనిపోయిన జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కలిగించిన ప్రజా సంఘాలు వివిధ హక్కుల సంఘాలు ప్రజా స్వమిక వాదులు ఇట్టి విషయం ను ఖండించిన ఇప్పటి వరకు బండ్ల రాజశేఖర్ రెడ్డి నీ అరెస్ట్ చెయ్యక పోవడం చాలా దుర్మార్గమైన చర్య. బడుగుల ప్రాణాల పై వారి ఆత్మ రక్షణ పై ఇక్కడి అధికారులకు ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్నదో అర్ధం అవుతున్నది. మాకు చట్టం పై పూర్తి విశ్వాసం ఈ జిల్లా ఎస్పీ పై ఇప్పటికీ నమ్మకం ఉన్నది. కాబట్టి మా నమ్మకాన్ని వమ్ము చేయకుండా తక్షణమే మైనర్ బాలిక చావుకు కారణమైన బండ్ల రాజశేఖర్ రెడ్డి నీ అరెస్ట్ చెయ్యాలి. లేదంటే త్వరలోనే ఇట్టి విషయంపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమార్పిఎస్ జాతీయ నాయకులు కొంకల భీమన్న మాదిగ,ఎమార్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లె పాడ్ మస్తాన్ మాదిగ, వడ్డేపల్లి మండల ఎమార్పిఎస్ సీనియర్ నాయకుడు ఏసేపు మాదిగ, ఎంఎసఫ్ మండల అధ్యక్షుడు రాజశేఖర్, ఐజ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయు ఇంజనీరింగ్ కళాశాలలో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పిస్తాం

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జె.ఎన్.టి.యు.ఇంజనీరింగ్ కాలేజీలో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం జే ఎన్.టి.యు రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ అండ్ చీఫ్ ఇంజనీర్ వేంకటేశ్వర రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ను తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ వనపర్తి జిల్లాలో 2022 లో ప్రారంభమైన జె.ఎన్.టి యు ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న సమస్యలను కలక్టర్‌తో వివరించారు. కళాశాల అభివృద్ధికి వంద కోట్లు పరిపాలన ఉత్తర్వులు మంజూరు అయినప్పటికినీ నిధులు ఇంకా విడుదల కాలేదని, సరైన నిధులు లేక విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించలేకపోతున్నామని కలక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ ఫైల్ వివరాలు ఇవ్వాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుతో పాటు మౌలిక వసతుల కల్పనలో తనవంతు కృషి చేస్తానని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.ఎస్. రాజు, వైస్ ప్రిన్సిపాల్ రామ్ నరేష్ సైతం పాల్గొన్నారు.

# హౌస్ హెూల్డ్ సర్వే శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్న టీచర్లు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో బుధవారం రోజు మండల స్థాయిలో హౌస్ హెూల్డ్ సర్వే గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విధిగా ఏన్యూమరేటర్స్ , సూపర్వైజర్స్ ఇలా ప్రతి ఒక్కరూ శిక్షణ కార్యక్రమంలో ఉన్నారు. సర్వేలో భాగంగా మాట్లాడుతూ నవంబర్ ఒకటవ తారీఖు నుండి మూడవ తారీకు వరకు హౌస్ హెూల్డ్ లిస్ట్ తయారుచేసి తర్వాత నవంబర్ ఆరో తారీకు నుండి 18 తారీకు వరకు హౌస్ హెూల్డ్ సర్వే నిర్వహించాలని అన్నారు. ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లు మీ దగ్గరికి హౌస్ హెూల్డ్ సర్వే కొరకు వచ్చినప్పుడు ప్రజలు ఈ కింది పత్రాలు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు రేషన్ కార్డు మరియు ధరణి పాస్ బుక్ కంపల్సరిగా అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర టీచర్ తుపత్రాల, బాలకృష్ణ టీచర్ బింగిదోడ్డి, రాజేష్ లాల్ నాయక్ ఏపీవో శిక్షకులుగా ఉన్నారు.

# సర్వే పర్యవేక్షకులకు అవగాహన



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలో “సామా జిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల పరిస్థితికి సంబం ధించి “సర్వే నిమిత్తం నియమిం చబడిన ఎనుమరేటర్లు మరియు సర్వే పర్యవేక్షకులకు రాజాపూర్ మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో బుధవారం సర్వే నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో మచ్చేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మచ్చేందర్ తోపాటు డిప్యూటీ తహసిల్దార్ భారతి, మండల విద్యాధికారి సుధాకర్, ఎంపీఓ వెంకట్ రాములు, ఎంఓటీలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన 3 రోజుల ధ్యాన శిక్షణ తరగతులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఈనెల 28వ తేదీ నుంచి మూడు రోజులపాటు పట్టణ కేంద్రంలోని స్కాలర్ జూనియర్ కాలేజ్, అక్షర హైస్కూల్లో హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ ఆధ్వర్యంలో ధ్యాన శిక్షణా తరగతులు నిర్వహించినట్లు డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ గద్దె ఆంజనేయులు తెలిపారు. మొదటి రోజు రిలాక్సేషన్, రెండవ రోజు క్లీనింగ్, మూడో రోజు ఇన్నర్ కనెక్షన్ తరగతులను బోధించామని అన్నారు. ధ్యానంతో విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెంపొందడం, సద్భావనలు పెంపొందించుకోవడం, దృఢసంకల్పం పెరగడం, వివేకం విచక్షణ వంటివి పెంపొందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అంజిరెడ్డి, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామజిక వర్గాల సమస్యలను సేకరించిన బీసీ సంక్షేమ శాఖ అధికారి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బీ.సి కమీషన్ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్ అధ్యక్షతనలో బీసీ సంక్షేమ కార్యాలయంలో బుధవారం అన్ని కులాల సామజిక వర్గాలకు సంబందించిన ఆర్థిక పరమైన, సామజిక పరమైన మరియు రాజకీయ పరమైన సమస్యల గురించి చర్చించడం జరిగినది. ఇందులో భాగంగా అన్ని కులాల వారి సూచనలను, ఆదేశాలను మరియు వారి సమస్యలను సేకరించడం జరిగింది. ఈ సమావేశములో కె.ఉమాపతి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి, ముదిరాజ్ సంగము అద్యకులు ఈదప్ప (మాజీసర్పంచి) రాజన్నదారి వి.శర్నాప్ప, మానేశ్వర్ చారి విశ్వకర్మ సంఘం,కృష్ణ, రాజు రజక సంఘం, బోయ లక్ష్మణ్, వెంకట్రాములు వాల్మీకి సంఘం, నయీబ్రామిన సంగం నుండి రవి, సిద్ధు సంఘ నాయకులు మరియు ట్రాన్స్ జెండర్స్ తాంన్సిక కరిష్మా, తదితరులు పాల్గొన్నారు. మిగతా కులాల వారు వారి యొక్క సమస్యలను లేఖ రూపంలో రాసి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయములో మహబూబ్ నగర్ లో 8వ తేదీన 5.00 గంటల లోగా ఇట్టి విజ్ఞప్తి పత్రాలను బీ.సి కమీషిన్ కి సమర్పించాలని వివరణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# కెసిఆర్ పేరును కనుమరుగు చేయడం సోనియా గాంధీ వల్లే కాలేదు నువ్వెంత

## - మాట్లాడే పద్ధతి మార్చుకో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - తెలంగాణ ఉద్యమకారుడు రుద్రసముద్రం రామలింగం



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ ని విమర్శించే హక్కు రేవంత్ రెడ్డికి లేదని, తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు కాకముందు ఎన్నో సార్లు పదవులకు రాజీనామా చేసి ఉద్యమ నాయకుడి గా వెలుగొంది తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అప్పటి కాంగ్రెస్ టీడీపీ బీజేపీ నాయకుల మనస్సు గెలిచినా నాయకుడు కేసీఆర్ అలాంటి మహా నాయకుడిని పట్టుకొని నోటికి వచ్చినట్లు మాట్లాడటం నీ పదవికి నీకు తగునా అని ఆయన ఆగ్రహ వ్యక్తం చేశారు. ఆయన కట్టిన ఆనవాళ్లు అన్ని జిల్లాల్లో కట్టిన కొత్త కలెక్టరేట్లలో పరిపాలన కొనసాగిస్తున్నారు గుర్తుపెట్టుకో నువ్వు కూర్చున్న సెక్రటేరియట్ కూడా కేసీఆర్ నిర్మించారు.ఆరు గ్యారంటీలు ఇస్తా అని తప్పుడు మాటలు చెప్పి అధికారం లోకి వచ్చి నేటికి 11నెలులు అయిన ఒక హామీ తప్ప అన్నింటినీ ఎగనామం పెట్టిన గణత నిది చరిత్ర తెలియక పోతే కేసీఆర్ చరిత్ర చదువుకో ఆయన చరిత్రను కనుమరుగు చేస్తా అని అంటున్న రేవంత్ రెడ్డి నువ్వు కనుమరుగు కాకుండా చూసుకో అని ఆయన హెచ్చరించారు.ఇప్పటి వరకు ఒక కొత్త పెన్షన్, లేదు రైతు బంధు,లేదు రైతు రుణమాఫీ,లేదు తులం బంగారం లేదు ఇలా ఎన్నో హామీలు ఇచ్చి పాలన మొత్తం గాలికి వదిలిన చరిత్ర నిది దేశంలో తెలంగాణ రాష్ట్రన్ని నెంబర్ వన్ గా నిలబెట్టిన చరిత్ర కేసీఆర్ ది అని రామలింగం అన్నారు.

# సామాజిక, ఆర్థిక, సమగ్ర, ఇంటింటి కుటుంబ సర్వేపై అవగాహన కలిగి ఉండాలి

## - తహసీల్దార్ నరేష్



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా బుధవారం ఎర్రవల్లి మండలం జెడ్పీహెచ్ఎస్ కొండేర్ నందు మండల స్థాయిలో ఇంటింటి సర్వే భాగంగా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని సంబంధిత అధికారులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సూచనలు చేశారు. నవంబర్ 6వ తేదీ నుంచి ప్రభుత్వం సర్వే నిర్వహించనుందని తెలిపారు. నవంబర్ 1 నుండి 3 వ తేదీ వరకు ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో వెళ్లి ఇంటింటి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇంటి నంబర్ ఆధారంగా గ్రామానికి వెళ్లి ఆధార్ కార్డు ప్రకారం ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలన్నారు.ఎర్రవల్లి, ఇటిక్యాల మండలాలలో మొత్తం 29 గ్రామ పంచాయతీలు ఉండగా, రెండు మండలాల్లో 15,211 గృహాలు ఉన్నాయనీ అన్నారు.ఈ సర్వే నిర్వహణలో 52 మంది ఎన్యుమరేటర్లు పాల్గొంటారని తెలిపారు.2011 జనాభా లెక్కల ఆధారంగా సర్వే జరుగుతుందని వివరించారు. జిల్లాకోడ్, మండలం కోడ్లను ఎన్యుమరేటర్స్ ఖచ్చితంగా నమోదు చేయాలని వివరించారు. ప్రశ్నావళి అధారంగా ఇంటి నంబర్ ప్రశ్నావళి అధారంగా ఇంటి నంబర్, యజమాని, సభ్యులు వంటి వాటిని 100శాతం నమోదు చేయాలన్నారు. శిక్షణ సందర్భంగా అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని అన్నారు.ఎలాంటి తప్పు లు లేకుండా సర్వే పక్కగా చేయాలని, ఏ ఒక్క విషయం తప్పి పోకుండా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు. వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం పక్కగా నిర్వహించాలని అన్నారు. సర్వే సందర్భంగా అన్ని వివరాలను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డీ.ఓ అజార్ మహమూద్, గిర్దావర్ శ్రీనివాసులు,అంగన్వాడీ టీచర్స్,పంచాయితీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రమ్మ ఇండ్ల మంజూరులో గ్రామపంచాయతీ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి



**మాగనూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంద్రమ్మ ఇళ్ల మంజూరిలో గ్రామపంచాయతీ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రతి కార్మికుడికి ఇల్లు ఇవ్వాలని ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్పల్లి రాములు ,జిల్లా ఉపాధ్యక్షులు ఈజీ ఘట్టో డిమాండ్ చేశారు. బుధవారం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఈజీ ఘట్టో మాట్లాడుతూ గ్రామపంచాయతీ ప్రతి కార్మికుడికి పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ అమలు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఎనిమిది గంటల పని దినాలు అమలు చేయాలని సెలవుతో కూడిన వేతనాలు ఇవ్వాలని మహిళా కార్మికులకు వేతనంతో పాటు ప్రసూతి సెలవులు ఇవ్వాలని జిపి ఫండ్స్ లేవనే కారణంతో వేతనాలు అపరాధాన్ని వారి డిమాండ్ రెండు నుండి 6 నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని వారన్నారు గ్రామపంచాయతీ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో ప్రత్యేక హెూదా ఉండాలని ప్రతి సంవత్సరానికి మూడు చేతులు బట్టలు చెప్పులు సభ్యులు నూనెలు ఇవ్వాలని డిమాండ్ అనంతరం గ్రామపంచాయతీ కార్మికులు ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో రహమత దీన్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాయప్ప మాగనూరు మండలం అధ్యక్షులు అశోక్ కుమార్ ,కొండన్న ,ఆశప్ప ,కిష్టప్ప ,,రాకేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ మరియు పతాంజలి ఆధ్వర్యంలో యోగ క్లాసులు






**దామర్ గిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ మరియు పతాంజలి యోగ సమితి దామర్ గిద్ద శాఖ ఆధ్వర్యంలో యోగా క్లాసులు ఈ ఉదయం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ఉదయం 8:00 గంటలకు హెూమియో వైద్య శిబిరం నిర్వహించి,దాదాపు గా 125 మంది పేషంట్స్ ను పరిశీలించి ,వారికి ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం విజయవంతం అవ్వడానికి దామర్ గిద్ద లయన్స్ క్లబ్ అధ్యక్షులు భీమయ్య గౌడ్,కార్యదర్శి రవీంద్రనాథ్,కోశాధికారి శీలం బసిరెడ్డి,మరియు లయన్స్ క్లబ్ సభ్యులు అదేవిధంగా దామర్ గిద్ద పతాంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షుడు ఎం అశోక్ మరియు వెంకటరమణ,వెంకట్రాములు,బక్కవీరప్ప,మరియు ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు,యోగా సమితి సభ్యులు దామర్ గిద్ద పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## యువతిపై అత్యాచారానికి ప్రయత్నించిన ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణము లోని ఓ యువతిపై అత్యాచారానికి యత్నించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు సిధార్ధ మహాదేవ్ బుధవారం సాయంత్రం పోలీసులు తీసుకున్నారు యువతి కుటుంబ సభ్యులకు విషయం తెలపడముతో వారు పోలీసులకు సమాచారం అందించగా వారి ఫిర్యాదు మేరకు ఉపాధ్యాయుడిని అదుపులోని తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు.

## సిడిసి చైర్మన్ గోల్ల బాబన్నను సత్కరించిన మిత్ర బృందం



**కొత్తకోట మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లా సిడిసి చైర్మన్ పాపాయి గారి చంద్రశేఖర్ రెడ్డి (గోల్ల బాబన్నను) భాజపా సీనియర్ నాయకులు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు దాబా శ్రీనివాస్ రెడ్డి మిత్ర బృందం సిడిసి చైర్మన్ ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తూ రైతు అభివృద్ధికి అవసరమైన కృషి చేయాలని భవిష్యత్తులో అంచలంచలుగా ఎదిగి మరిన్ని పదవి బాధ్యతలో కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గొల్ల బాబన్న, భాజాపా సీనియర్ నాయకులు జిల్లా కిసాన్ అధ్యక్షులు దాబా శ్రీనివాస్ రెడ్డి, నాటవెల్లి మాజీ సర్పంచ్ ఎద్దుల కృష్ణయ్య, మొద్దుబాబు, గంగు బాల్ రెడ్డి, బొంబాయి టైలర్ జనార్ధన్, ఎరుమల్లి వెంకటయ్య, వేముల రాజు, మొదలగువారు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత నిరుపేద లంబాడీలకు బంజారా సేవా సమితి చేయూత



**లింగాల, మేజర్ న్యూస్:** అన్ని రంగాలలో వెనుకబడిన నిరుపేద లంబాడీలకు చేయితనందించి వారి అభివృద్ధికి బంజారా సేవా సమితి తోడ్పాటు అందిస్తుందని బంజారా సేవా సమితి నేతలు తెలిపారు. బుధవారం లింగాలలో గిరిజన బంజారా నాయకులు, ఉద్యోగులు కలిసి బంజారా సేవా సమితిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 మంది సభ్యులతో సేవా సమితి ఆవిర్భవించిందని తెలిపారు. బంజారా సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ నిరుపేద లంబాడీలకు విద్యా, వైద్య ఉపాధి కల్పించుటకు తమ సేవా విస్తృతం చేయడానికి ఇందులో బంజారులు సభ్యులుగా చేరాలని కోరారు. నూతనంగా ఏర్పడిన బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల లింగాలలో మృతి చెందిన బాదిత కుటుంబాన్ని పరామర్శించి 8 వేల రూపాయల ఆర్థిక సహాయం మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బాలాజీ,శంకర్ రాథోడ్, బద్రు పటేల్, మోతి రాం,లక్ష్మణ్, చందు నాయక్,శంకర్ నాయక్, డాక్టర్ శంకర్, హాతిరామ్, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాల వ్యాన్ డ్రైవర్ పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు

**లింగాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన ఒక ప్రైవేట్ పాఠశాల కు చెందిన వ్యాను అదుపుతప్పి తుప్పల్లోకి దూసుకెళ్లిన ఘటనలో డ్రైవర్ పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసును చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం లింగాల మండల కేంద్రంలోని సెయింట్ పీటర్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేటు పాఠశాల కు చెందిన వ్యానులో మంగళవారం సాయంత్రం విద్యార్థులను ఎక్కించుకొని డ్రైవర్ ఎల్లప్ప రాయవరం గ్రామం నుంచి కొత్తచెరువు తాండ గ్రామానికి వెళ్తుండగా వ్యాన్ అదుపుతప్పి తుప్పల్లో దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో పిల్లలు సురక్షితంగా బయటపడగా పోలీసులు వ్యాన్ డ్రైవర్ ఎల్లప్ప ను స్టేషన్ కు పిలిచి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించి, డ్రైవర్ మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## భీఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరాలు









**కోయికొండ మేజర్‌న్యూస్:** భీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, భీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన వేయాలనుకున్న 18,500 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భంగా మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిందని వారు తెలియజేశారు. అంతకుముందు టపాకాయలు కాలుస్తూ, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. భీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, భీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,భీం రెడ్డి, రవి ,మల్లయ్య యాదవ్, నారాయణ గౌడ్, రాజకుమార్, వాసు రాథోడ్, మహమ్మద్, పులి నరసింహులు, ఖాజా , తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై ఎలాంటి భారం మోపిన సహించమని ప్రజల తరఫున పోరాటం చేస్తామని బిఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతులు అన్నారు.బుధవారం బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 18500 కోట్ల కరెంటు చార్జీలను ప్రజలపై భారం మోపాలని ప్రయత్నాన్ని బిఆర్ఎస్ పార్టీ అడ్డుకుందని తమ పార్టీ అడ్డుకోకపోతే సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ ఛార్జీలు మోత ప్రజలపై మోగించేవారని,ప్రజాస్వామ్యంలో తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ప్రజలు తిరగబడతారన్న విషయం ఈ ప్రభుత్వం గుర్తించుకోవాలని, ప్రజల పక్షాన పోరాటం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను తీసుకువచ్చిన వాటిని అడ్డుకునే శక్తి తమ పార్టీకి ఉందని వారు స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు మొగిలప్ప, జగ్గలి రాములు, బిఆర్ఎస్ మాగనూరు మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు మారుతి గౌడు,కర్ని సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జుట్ల శంకర్, చందాపూర్ అశోక్ కుమార్ గౌడ్, పూజారి కురుమయ్య, రుద్ర సముద్రం మహమూద్ భాష, భూత్పూర్ కురువ నర్సింలు, శివారెడ్డి, మిల్లర్ సురేష్,ఈశ్వర్ యాదవ్,జుట్ల సాగర్, మనన్, ఎల్లిగండ్ల బాలప్ప, బండారు రవి, బండారు బాలు, నరసింహులు నాయుడు పాల్గొన్నారు.

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యుత్ చార్జీల పెంపును ఈఆర్సీ తిరస్కరించడం బి ఆర్ ఎస్ విజయమెనని బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు బుధవారం జిల్లా కేంద్రంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఈ ఆర్సీ తిరస్కరణ తో ప్రజలపై 18వేల 5 వందల కోట్లు భారం పడకుండా బి ఆర్ ఎస్ అడ్డుకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు అమ్మకొల్ల శ్రీనివాస్ రెడ్డి,వెపూరురాములు,విద్యాసాగర్,కౌన్సిలర్ జన్గిటి గురులింగం, రాజు,సుదర్శన్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

***పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన విఫలం***

**ధన్వాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన వేయాలనుకున్న 18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భంగా 18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ఆపడంలో విజయం సాధించినందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్,నారాయణ పేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజెందర్ రెడ్డి ఆదేశానుసారం ధన్వాడ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాణసంచాలు కాలుస్తూ స్వీట్ పెంచుతూ సంబరాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గున్ముక్ల మాజీ ఎంపీటీసీ డీ.సుధీర్ కుమార్ రావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ఏనాడూ కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని కేవలం 10 నెలల్లోనే 18,500 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ఈ ఆర్ సి ని బీఆర్ఎస్ పార్టీ ఒప్పించి పేద ప్రజలకు రైతులకు ఊరట కలిగించింది అన్నారు.ఇట్టి కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ డీ.మల్లేష్ గౌడ్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సునీల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శివా రెడ్డి,సీనియర్ నాయకులు మురళిధర్ రెడ్డి,టీ.శ్రీనివాస్ గౌడ్,జుట్ల శ్రీనివాస్ గౌడ్,గండి రాజు,మైనారిటీ నాయకులు నాసర్, మెకానిక్ భాను, యువజన నాయకులు ఇర్ఫాన్,అలుగు మీద వెంకటేష్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షర పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలోని అక్షర ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ యు.మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా దీపావళి వేడుకలను జరుపుకున్నారు అని ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు దీపాలు వెలిగించి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దీపావళి అంటే వెలుగు అని జీవితాల్లో వెలుగు నింపుకొని పదిమందికి పంచాలని, దీపావళి అంటే దీపాలు వెలిగించే పండుగని, మన మనసుల్లో చీకటిని పాలద్రోలి వెలుగులను నింపే పండగే దీపావళి అని ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదువుకోవాలని మీ చదివే మీకు గౌరవాన్ని ఇస్తుందని మీ తల్లిదండ్రులకు కూడా గౌరవం పెంచుతుందని, మీ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు మీరు చదివిన పాఠశాలకు మీరు పుట్టిన గ్రామానికి మీ ప్రాంతానికి సమాజంలో గౌరవాన్ని పెంపొందిస్తుందని అది కేవలం మీ చదువు వలన మీరు సాధించిన విజయాల వలన మాత్రమేనని. మీలో ప్రతి ఒక్కరు అబ్దుల్ కలాం , సచిన్ టెండూల్కర్, ఐఏఎస్, ఐపీఎస్,ఉన్నత శ్రేణి ఉద్యోగాలలో ఉండే అవకాశం మీరు చదివిన చదువును బట్టి ఉంటుందని, తోటి విద్యార్థులను ప్రేమించాలని అందరూ కలిసి మెలసి ఆనందంగా ఉండటమే నిజమైన దీపావళని అన్నారు. అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ప్రిన్సిపాల్ యు.మహేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు,విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ నిబద్ధత కలిగిన జర్నలిస్టును కోల్పోయింది

**- టీయూడబ్ల్యూజే ఐజేయు సీనియర్ నాయకులు కొంతం ప్రశాంత్**

**- ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొండన్న యాదవ్ - నేడు దొరగుంటపల్ల శ్రీనివాస్ చారి అంత్యక్రియలు**



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** గత 20 సంవత్సరాల పాటు జర్నలిజం వృత్తిలో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేసిన జర్నలిస్టు శ్రీనివాసులు చారి మరణం యూనియన్ కు అటు సమాజానికి తీరని లోటు అని టియుడబ్ల్యూజే ఐ జేయు సీనియర్ నాయకులు వంతం ప్రశాంత్. ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కొండన్న యాదవ్ అన్నారు.. గత రెండు నెలల క్రితం లివర్ కు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న కొత్తకోట నమస్తే తెలంగాణ విలేఖరి శ్రీనివాసులు చారి ఇటీవల హైదరాబాదులో చికిత్స చేయించుకుని కొత్తకోట లోని తన నివాసంలో కోలుకుంటున్నాడు .ఈ క్రమంలో మళ్లీ అస్వస్థతకు గురైన శ్రీనివాసులు బుధవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచాడు. శ్రీనివాసులు కొన్ని సంవత్సరాలుగా ఆంధ్రభూమి దినపత్రికలో పనిచేసి ఆ పత్రిక ను యాజమాన్యం పత్రికను మూసి వేయడంతో గత మూడు సంవత్సరాల క్రితం నమస్తే తెలంగాణ దినపత్రికలో పనిచేస్తున్నాడు మృతుడు శ్రీనివాసులకు భార్య ప్రభావతి ఇద్దరూ కూతుర్లు ఉన్నారు గురువారం పెద్దమందడి మండలం దొడగుంటపల్లి లో ఉదయం 11 గంటలకు సొంత గ్రామం లో శ్రీనివాసులు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఉప్పల ట్రస్టు ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణం, సుభాష్ నగర్ కాలానికి చెందిన అనిశెట్టి వెంకటయ్య సాగర్ ఇటీవల మృతి చెందారు. బుధవారం విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తన అనుచరుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, బిఆర్ఎస్వి నాయకులు అల్లుడు కృష్ణ, పెరుమాళ్ళ రమేష్, తల్లారి పురుషోత్తం ఉన్నారు.

### పొరపాట్లు లేని సమగ్ర సర్వే చేయడమే మన కర్తవ్యం కావాలి



**ఊర్కొండ, మేజర్ న్యూస్ :** పొరపాటు లేని సమగ్ర ఇంటింటి సర్వే చేయడమే మన కర్తవ్యం కావాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఎన్యూమరేటర్స్ కు శిక్షణలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్స్ తీసుకోవలసిన జాగ్రత్తలు, సేకరించవలసిన సమాచారం గురించి అవగాహన కల్పించారు. వచ్చే నెల 6 నుండి గ్రామాల్లో సర్వే ప్రారంభించాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సంతోష్ రావు, తహశీల్దార్ రాంకోటి, ఎంపీవో లక్ష్మణ్ నాయక్, ఎపివో నరసింహ్మా ఏపీఎం సహదేవ్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్ వాడి టీచర్లు తదితరులు ఉన్నారు.

## హార్మోనియం వితరణ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు చిగుళ్లపల్లి నరసింహులు "నవాబుపేట్ శ్రీవాణి సంగీత శిక్షణ కేంద్రానికి" ఉచితంగా హార్మోనియంను అందించారు ఈకార్యక్రమంలో సంగీత శిక్షకులు మాస్టర్ లక్ష్మీనారాయణ, సీనియర్ సిటిజన్ ఫోరం కార్యదర్శి వెంకటేశ్వరప్ప, పండరినాథ్, తిమ్మాయపల్లి పంతులు కేశవులు, కొండాపురం రామచంద్రయ్య, దయపంతులపల్లి హన్మంతు, చిన్నయ్యగారి నరసింహులు, బేరి నరసింహులు, మరికంటి రామచంద్రయ్య,వేణు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం చెన్నూరు గ్రామానికి చెందిన రేణుకమ్మ (48) మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఐదువేల రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు గ్రామానికి చెందిన రేణుకమ్మ మృతి చెందడంతో ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసచారి నాయకులు పాల్గొన్నారు.

### పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వాలి : బిఎ ఎం సి చైర్మన్ శివారెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పత్తి రైతుకు మద్దతు ధర ఇచ్చి మద్దతు ఇవ్వాలనీ నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.సదా శివారెడ్డి సూచించారు.బుధవారం లింగంపల్లి దగ్గర పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని అన్నారు.మొన్న కలెక్టర్ ను కలిసి పత్తి కొనుగోలు కేంద్రాలను పెంచాలని కోరిన వెంటనే స్పందించి ఈరోజు నారాయణపేట మండలం లింగం పల్లి గ్రామం దగ్గర గల భాగ్యలక్ష్మి మిల్ లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు.ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి , జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు , డైరెక్టర్లు, మార్కెట్ యార్డు సెక్రటరీ, అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు



**లింగాల, మేజర్ న్యూస్ :** అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం 10 గంటల సమయంలో బ్లూ కోర్టులో భాగంగా కానిస్టేబుల్ బాలరాజు లింగాల నుండి చెన్నంపల్లి గ్రామానికి కి వెళ్తుండగా కల్వర్టు సమీపంలో మూలమలుపు వద్ద ట్రాక్టర్ ఎదురుపడగా పోలీసులను చూసిన డ్రైవర్ ట్రాక్టర్ను ను రోడ్డుపై ఆపి పారిపోయాడు. ఐచర్ కంపెనీకి చెందిన ట్రాక్టర్ ఇంజన్ నెంబర్ టిఎస్ 31 టిఎ 0274 ,ట్రాలీ నెంబర్ టీఎస్ 31 0275 అని రాసి ఉన్న నీలి రంగు ట్రాక్టర్ ట్రాలీలో ఇసుక నింపుకొని తరలిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## మృతికి కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మల్దకల్ మండలం బిజ్జారం గ్రామంలో ఇటీవల మైనర్ బాలిక వడ్డెర రాజేశ్వరి ఆత్మహత్య చేసుకుని మరణించిన సందర్భంగా బుధవారం వారి కుటుంబ సభ్యులను జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి పరామర్శించారు. అనంతరం మైనర్ బాలిక మృతికి కారణమైన వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి,కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, రెడ్డప్ప తదితరులు ఉన్నారు.

## తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా ధర్మకారి గోపాల్ జీ



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న ధర్మకారి గోపాల్ జీకి తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శిగా ఆ కమిటీలో చోటు లభించింది. తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాసులు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో షాద్ నగర్ లోని ఓ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనని ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ధర్మకారి గోపాల్ జీ మాట్లాడుతూ తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా నాకు అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాసులకు మరియు కమిటీ సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ బీసీ మహాసభ ఆశయాలకు అనుగుణంగా, అంకితభావంతో రాష్ట్ర, జిల్లా,మండల కమిటీల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తమ వంతు బాధ్యత కృషి చేస్తానని తెలిపారు.

## సామాజిక కుల గణనకు అందరూ సహకరించాలి -బిసి సంక్షేమ శాఖా జిల్లా అధికారిఅబ్దుల్ ఖలీల్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సామాజిక కుల గణనకు అందరూ సహకరించాలని బిసి సంక్షేమ శాఖా జిల్లా అధికారి అబ్దుల్ ఖలీల్ బుధవారంబీ.సి కమీషన్ ఆదేశాల మేరకు తన అధ్యక్షతన అన్ని కులాల సామజిక వర్గాలకు చెందిన వారి తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు సంబందించిన ఆర్థిక పరమైన, సామాజిక పరమైన మరియు రాజకీయ పరమైన సమస్యల గురించి చర్చించారి. ఇందులో భాగంగా అన్ని కులాల వారి సూచనలను, ఆదేశాలను, వారి సమస్యలను సేకరించారు. ఈ సమావేశములో ఎస్సీ కులాల అభివృద్ధి అధికారి కె.ఉమాపతి, ముదిరాజ్ సంగము అద్యకులు ఈదప్ప రాజన్నదారి వి.శర్నాప్ప, మానేశ్వర్ చారి విశ్వకర్మ సంఘం,కృష్ణ, రాజు రజక సంఘం, బోయ లక్ష్మణ్, వెంకట్రాములు వాల్మీకి సంఘం, నయీబ్రామిన సంగం నుండి రవి, సిద్దు సంఘ నాయకులు మరియు ట్రాన్స్ జెండర్స్ తాంస్నిక కరిష్మా, తదితరులు పాల్గొన్నారు. మిగతా కులాల వారు వారి సమస్య లను లేఖ రూపంలో రాసి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయములో మహబూబ్ నగర్ లో నవంబర్ 8న సాయంత్రం 5.00 గంటల లోగా ఇట్టి విజ్ఞప్తి పత్రాలను సమర్పించాలని తెలిపారు.

### రైతుకు న్యాయం చేయాలి : విండో అధ్యక్షుడు నర్సింహ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి న్యాయం చేయాలని నారాయణపేట పిఏసిఎస్ అధ్యక్షుడు కే.నర్సింహ రెడ్డి అన్నారు. బుధవారంప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సింగారం దగ్గర ఖరీఫ్ వరి కొనుగోలు కేంద్రాన్ని ఏ యం సి చైర్మన్ శ్రీ ఆర్ సదశివరెడ్డి, ఏ యం సి వైస్ చైర్మన్ శ్రీ కొనంగేరి హన్మంతు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్‌లో పండించిన నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధరత లబ్ది పొందాలని సూచించారు. రైతులకు వానాకాలం ఖరీఫ్ సీజన్ 2024-25 మద్దతు ధర గ్రేడ్ ఏ రూపాయలు 2320, సాధారకం రూపాయలు 2300 ప్రభుత్వ నిర్ణయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిఈఓ అశోక్ కుమార్,డైరెక్టర్లు పాల్గొన్నారు.

### చెరువులో పడిన వ్యక్తిని కాపాడిన ముదిరాజ్ యువకులు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని పెద్ద చెరువు నందు మతిస్థిమితం సరిగ్గా లేని యువకుని ముదిరాజ్ యువకులు చూసి ప్రాణాలు కాపాడి స్థానిక పోలీస్ స్టేషన్ నందు అప్పగించారు. యువకుడ్ని కాపాడిన నీరటి శివకుమార్ ముదిరాజ్, వైపి అచ్చు బాబు ముదిరాజ్ , నీరటి అశోక్ ముదిరాజ్ , నీరటి విష్ణు ముదిరాజ్ , సి కురుమూర్తి ముదిరాజ్, టప్ప భాస్కర్ ముదిరాజ్ లను ఎస్సై రమేష్ మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## తోటి స్నేహితునికి ఆర్థిక సహాయం



**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన కైసర్ బాబా అనే వ్యక్తి అనారోగ్యం బారిన పడ్డాడు.అని తెలుసుకున్న తన తోటి 10 వ తరగతి 1992-93 బ్యాచ్ స్నేహితులు బుధవారము 22000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో రాములు, అరవింద్, మైనొద్దీన్ తదితరులు ఉన్నారు.

## కొల్లంపల్లి ఉర్సు ఉత్సవాల గోడ పత్రిక విడుదల



**నారాయణపేట మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని కొల్లంపల్లి గ్రామంలో 550వ ఉర్సు ఉత్సవాల సందర్భంగా వచ్చే నెల 7వ తేది ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2గంటలవరకు సజ్జదా దర్గా పిఠాది పతి సయ్యద్ షా జాలాల్ హుసేని ఆధ్వర్యంలో నిర్వహించే 24వ సర్వ ధర్మ సమ్మేళనంలో జిల్లా ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అశ్రఫీయా ఎజ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి మహమ్మద్ షఫీ, న్యాయవాది సలీమ్ కోరారు ఈసందర్బంగా ఖాన్ ఖాహే ఖాతలియా లో సర్వ ధర్మ సమ్మేళనంనకు సంబందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడేప్ప అబ్దుల్ ఖరీం వెంకటయ్య సుదర్శన్ పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం బాపు నాగర్ కాలనిలో శ్రీనివాస్ కి చెందిన కిరాణా షాప్ లో ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్ద గుట్కా ప్యాకెట్ల నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతుండగా పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 6120/- రూ. విలువగల గుట్కా ప్యాకెట్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి శ్రీనివాసు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను నిల్వ ఉంచిన, అమ్మిన, రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## రాష్ట్ర సదనాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి డి.ఇందిర బుధవారం స్టేట్ హెూమ్ ను సందర్శించారు. సదనంలో నివాసం పొందుతున్న బాలికలకు నీరు, వసతి సదుపాయాలను పరిశీలించారు. నీరు, ఆహారం పరిశుభ్రంగా ఉండేవిధంగా చుట్టుప్రక్కల కూడా చెత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. చైల్డ్ లెబర్, చైల్డ్ మ్యారేజ్ వివరాలు తెలుసుకున్నారు. ప్రతిగ్రామంలో పిల్లలు,పెద్దలకు బాల్య వివాహాలపై, బాలకార్మిక చట్టాల పై న్యాయ అవగాహనను కలిపించాలని సూచించారు. రాష్ట్ర సదనాన్ని సందర్శించిన వారిలో డి డబ్ల్యు ఓ, జరినాబేగం, డిసిపిఓ, సిడిపిఓ, సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

## కుల వివక్ష నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ఎస్ఐ శంషుద్దీన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** గ్రామాల్లో అందరూ కలిసిమెలిసి ఉండి కుల వివక్ష నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్ఐ శంషుద్దీన్ అన్నారు. బుధవారం మండల ంలోని చంద్రాయన పల్లి సమీపంలో ఉన్న దేవాలయం వద్ద పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంషుద్దీన్ మాట్లాడుతూ గ్రామాల్లో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మొలగాలని అన్నారు . గ్రామాల్లో అంటరానితనాన్ని ఎవరైనా పాటిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ ప్రజలు మూఢనమ్మకాలను నమ్మొద్దని ప్రజలకు ఎస్సై శంషుద్దీన్ సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలం, ఆర్ ఐ రామకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి పై సమీక్ష



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించినటువంటి సామాజిక ఆర్థిక, విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వేలో భాగంగా ఎన్యూమరేట్ లకు మరియు పర్యవేక్షకులకు మాస్టర్ ట్రైనర్ లచే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా జిల్లా పంచాయతీ అధికారి గారు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కొండన్న, ఎంపీఓ పావని, ఎమ్మార్వో జమిల్, మాస్టర్ ట్రైనర్లు ఎనుమేరేటర్లు మరియు సూపర్వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమరేటర్లకు, సూపర్వైజర్లకు కుల సర్వే శిక్షణ ట్రైనింగ్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే శిక్షణ కార్యక్రమము ఎనిమరియేటర్లకుకు మరియు సూపర్వైజర్లకు ట్రైనింగ్ నిర్వహించడమైనది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో సాయి ప్రకాష్ తహసిల్దార్ సింధుజ ఎంపీ ఓ వెంకటేశ్వర్ రెడ్డి ఎం ఎస్ ఓ నసీరుద్దీన్ మరియు టి వో టి లు పాల్గొన్నారు.

## బుద్ధారం గండి చెరువులో పడి యువకుడు గల్లంతు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం చెన్నూరు గ్రామానికి చెందిన విష్ణు (26) అనే యువకుడు బుద్ధారం గండి చెరువులో పడి గల్లంతయినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి చెన్నూరు గ్రామానికి చెందిన విష్ణు శ్రీనివాసులు కలిసి బుధవారం మధ్యాహ్నం బుద్ధారం గండి దగ్గర కూర్చొని చెరువులో ఈత పడాలని ఉద్దేశంతో ఇద్దరు కలిసి చెరువు లో ఈతపడుచుండగా శ్రీనివాసులు చెరువు నుండి బయటకు రాగా విష్ణు గల్లంతయినట్లు ఎస్సై తెలిపారు సంఘటన స్థలానికి ఎస్ఐ సిబ్బందితో వెళ్లి బుధవారం రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టారు అయినప్పటికీ ఆచూకీ తెలియలేదని తెలిపారు విష్ణుకు భార్య ఉన్నట్లు తెలిపారు

## ప్రజల పౌర హక్కులపై అవగాహనా కల్పించిన పోలీసు, రెవిన్యూ అధికారులు



**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రతి నెల చివరి తేదినపౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుందాని నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది ఎస్పీ తెలిపారు కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్ములనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం 1989 ఈ చట్టం యొక్క విశిష్టత , వినియోగించే విదానం ల గురించి, %ూూూ%,(పోక్సో చట్టం),%ూజ=%(పౌర హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్ములనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు.కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్య%శీ%గా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

## పత్తికి వడ్లకు కనీస మద్దతు ధర ఇవ్వాలి : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్



**పాలమూరు మేజర్ న్యూస్ :** రైతులు పండించిన పత్తి,వరి ధాన్యాలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాలకు 470 రూపాయలు బోనస్ ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పత్తి మార్కెట్ దోపిడీని అరికట్టి కనీస మద్దతు ధర ,బోనస్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పత్తి,వడ్లను మధ్య దళారులు రైతులతో తక్కువకు కొని, ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50శాతం కలిపి కనీస మద్దతు ధర ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ సిపిఎం జిల్లా మహాసభలు నవంబర్ 8, 9 తేదీల్లో జడ్చర్ల పట్టణంలో జరగబోతున్నాయన్నారు. ఉదండాపూర్ నిర్వాసితులకు న్యాయం చేయాలని ప్రత్యేక తీర్మానం చేయబోతున్నామని తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు కీళ్లే గోపాల్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కురుమూర్తి, చంద్రకాంత్, పద్మ, సత్తయ్య ,జగన్ ,దీప్లా ప్రశాంత్ ,భరత్ ,రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## పదవి విరమణ వృత్తికి కానీ సేవకు కాదు : మెంటపల్లి పురుషోత్తం రెడ్డి



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఆయన గొప్ప సంకల్పంగా ఉంటాడని బిజెపి నాయకులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి అన్నారు. మెంటపల్లి గ్రామంలో ప్రైమరీ స్కూల్లో హెడ్ మాస్టర్ గా పనిచేస్తున్న శ్రీనివాసులు పదవి రమణ పొందడంతో అట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ కోసం ఎంతగానో చెప్పుకోదగ్గ బృహత్తర మైన వృత్తి ఉపాధ్యాయిందని ఆయన అభివర్ణించారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను చిత్తశుద్ధితో ప్రభుత్వాలు నడిపించి భావితరాలకు బాటలు వెయ్యాలని ఆయన కోరారు. వృత్తికి మాత్రమే పదవి విరమణ కానీ సేవకు కాదని గుర్తు చేశారు. ఇప్పుడైనా వారి కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని గడపాలని , పలు సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా క్లస్టర్ ఇంచార్జి వరలక్ష్మి పెద్దగూడెం హెచ్ఎం, ఉపాధ్యాయులు సునీల్ రెడ్డి గీతా గ్రామస్తులు మాజీ సర్పంచులు పి బారయ్య ,ఎం రామకృష్ణ మాజీ వార్డు మెంబర్స్ రాములు రాజు , గ్రామస్తులు తిరుమలయ్య, రామకృష్ణ , సోమన్న విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## చేసిన సేవ గుర్తింపునిస్తుంది : అదనపు ఎస్పి రియాజ్ హుల్ హక్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అధికారులు ఏ శాఖలో ఉన్నా చేసిన సేవలే గుర్తింపు ఇస్తాయని అదనపు ఎస్పీ రియాజ్ ఉల్ హక్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మూడ్ రిజర్వ్ పోలీసు విభాగంలలో పనిచేస్తున్న బి నిరంజన్ బుధవారం పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు ఎస్పీ రియాజ్ నిరంజన్ కి ఘనంగా సత్కరించి, పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ లో 40 సంవత్సరాల పాటు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు. మీ యొక్క సేవలు అనుభవాలు పోలీస్ శాఖ కు ఎంతో అవసరం ఉంటాయని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. విధి నిర్వహణలో పదవీ విరమణ పొందిన గానీ ఎప్పుడైనా పోలీస్ శాఖ మీకు అండగా ఉంటుందని తెలిపారు, రిటైర్మెంట్ తర్వాత వచ్చే బెనిఫిట్స్ త్వరగా అందేలా చేయాలని డిపిఓ స్టాఫ్ కు సూచించారు. నీకు ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా మమ్మల్ని సంప్రదించాలని నిరంజన్ కు వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహ,ఆర్ ఎస్సై శివ శంకర్, పోలీసు సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు, ఆర్మూడ్ రిజర్వు పోలీసులు, తది తరులు పాల్గొన్నారు.

## ఇంటింటి కుటుంబ సర్వే శిక్షణ ప్రారంభం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ఎలాంటి దోషాలు లేకుండా,పకడ్బందీగా మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక,ఆర్థిక,కుల సర్వేను పారదర్శకంగా నిర్వహించే విధంగా ఎన్యుమరేటర్లకు,సూపర్వైజర్లకు శిక్షణ తరగతులను ఉదయం ఒక బ్యాచ్ కి మధ్యాహ్నం భోజన విరామం తర్వాత మరొక బ్యాచ్ కి శిక్షణనివ్వడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్, ఎన్యుమరేటర్లను, సూపర్వైజర్లను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు సేకరించే ప్రతి కుటుంబ వివరాలు గోప్యంగా ఉంచాలని,ఏఒక్క విషయం తప్పిపోకుండా వివరాలు సేకరించాలని,ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా ఉండాలని,ఏమైనా సందేహాలు ఉంటే శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మండల ప్రత్యేక అధికారి శంకరాచారి,ఎంపీడీవో జయరాం నాయక్,ఎంపీఓ బద్రు నాయక్, ఈసర్వే సంబంధించిన శిక్షకులు కొల్లూరు ఉన్నత పాఠశాల సోషల్ అధ్యాపకులు శ్రీనివాస్, ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం.
## జీవన్ దాన్ స్వచ్ఛంద సంస్థకు అవయవాలు దానం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అంకెన్ పల్లి గ్రామానికి చెందిన జిట్టెం శ్రీను వయసు 36 తన సొంత పనుల నిమిత్తం మక్తల్ నుండి నారాయణపేట వెళ్లి తిరుగు ప్రయాణంలో మార్గమధ్యలో బైక్ అదుపుతప్పి కిందపడి గాయాలు కావడంతో నారాయణ పేట జిల్లా ఆసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వెంటిలేటర్ లేదు అని చెప్పడంతో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ లో అడ్మిట్ చేశారు. మూడు రోజుల పాటు చికిత్స పొందుతూ కోమాలో ఉండగా మంగళవారం బ్రెయిన్ డెడ్ వల్ల మరణిచడని వైద్యులు తెలిపారు. మరణించిన తర్వాత లివర్, కిడ్నీలు, ఊపిరితిత్తులు, గుండె లాంటి అవయవాలను జీవన్ దాన్ స్వచ్ఛంద సంస్థ కు దానం చేశారు. అందుకు గాను యశోద హాస్పిటల్ సిబ్బంది గౌరవ వందనాలు తెలిపి నివాళులర్పించారు.



## కుల గణన సర్వే నుంచి అంగన్వాడీలను మినయించాలి
## -సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణన సర్వేలో అంగన్వాడీలను మినయించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం డిమాండ్ చేశారు. బుధవారం రోజు జిల్లా కేంద్రంలో ఐసిడిఎస్–సిడిపిఓ నారాయణపేట ప్రాజెక్ట్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు ఐసిడిఎస్ సంబంధం లేని పనులు అప్పుడెప్పుడం కారణంగా అంగన్వాడి కేంద్రాల నిర్వహణ ఆటంకం అవుతా ఉందని, పిల్లలకు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో సేవలు అందించడంలో అంతరాయం కలుగుతుందని అన్నారు. బిఎల్వో విధులు, ఎన్నికల విధులు, ప్రజా పాలన సర్వే పనులు తదితర అనేక పనులతో అంగన్వాడి కేంద్రాలకు పూర్తిస్థాయిలో టీచర్లు పనిచేయకపోవడ వలన కింది స్థాయిలో లబ్ధిదారుల చేత విమర్శలకు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణల శ్రేయస్సు దృష్ట్యా కుల గణన సర్వే నుంచి అంగన్వాడీలను మినయించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో అగ్రహార్ పేట ,బహార్ పేట సెక్టార్ లకు చెందిన అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## కుల గణన సర్వే నుంచి అంగన్వాడీలను మినయించాలి



**మక్తల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణన సర్వేలో అంగన్వాడీలను మినయించాలని సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి గోవింద్ రాజ్ డిమాండ్ చేశారు.బుధవారం పట్టణ కేంద్రంలో ఐసిడిఎస్–సిడిపిఓ మక్తల్ ప్రాజెక్టు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంగన్వాడీలకు ఐసిడిఎస్ సంబంధం లేని పనులు అఅవుతుందని పిల్లలకు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో సేవలు అందించడంలో అంతరాయం కలుగుతుందని అన్నారు. బి యల్ ఓ లు విధులు, ఎన్నికల విధులు, ప్రజా పాలన సర్వే పనులు తదితర అనేక పనులతో అంగన్వాడి కేంద్రాలకు పూర్తిస్థాయిలో టీచర్లు పనిచేయకపోవడ వలన కింది స్థాయిలో లబ్ధిదారుల చేత విమర్శలకు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణల శ్రేయస్సు దృష్ట్యా కుల గణన సర్వే నుంచి అంగన్వాడీలను మినయించాలని గోవింద్ రాజ్ కోరారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమీక్ష సమావేశం



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో వచ్చే నెల 6 తేదీ నుండి ప్రభుత్వం చేపట్టానున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కోసం బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి యాదయ్య ఇన్యుమరేటర్లకు సర్వేకు సంబంధించిన విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీదేవి, ఎంపీడీవో నరసింహారెడ్డి, వివిధ శాఖల అధికారులతో పాటు గ్రామస్థాయిలో పనిచేసే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: కోస్గి సీఐ దుశ్రు నాయక్.



**కోస్గి మేజర్ న్యూస్:** విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని కోస్గి సిఐ దస్రు నాయకు అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారావోత్సవాల్లో భాగంగా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో కోస్గి పట్టణములో ప్రజలకు, అమరులైన పోలీసుల పై పాటలు, మాటల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోస్గి సీఐ దశ్రు నాయక్ మాట్లాడుతూ పోలీసులు నిరంతరం సమాజం హితం కోసం, దేశం కోసం రేపటి తరాల వారికి మంచి భవిష్యత్తు కోసం నిరంతరం విధులు నిర్వర్తిస్తూ ఉగ్రవాదులు, నక్సల్స్ చేతిలో వీర మరణం పొందిన పోలీసులను మనమంతా గుర్తు చేసుకోవాలన్నారు. మరణించిన పోలీసులకు ఘనంగా నివాళులర్పించాలని తెలిపారు. రాబోయే తరానికి అమరులైన పోలీసుల త్యాగం స్ఫూర్తిగా నిలవాలని కోరారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగం చిరస్మరణీయంగా నిలుస్తుందని, నిరంతరం గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళ బృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, రూక్య నాయక్, కోస్గి పోలీసులు అంబయ్య గౌడ్, రవి నాయక్, నరసింహ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలపై కక్ష సాధింపు తగదు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ లో బీసీలపై జరుగుతున్న కక్ష సాధింపు చర్యలను ఆపాలని, గత ప్రభుత్వంలో జరిగిన విధంగా ఈ ప్రభుత్వంలో కూడా ప్రభుత్వాన్ని సామాజిక మాధ్యమాల్లో విమర్శిస్తే తట్టుకోలేని పరిస్థితిలో నాయకులు ఉన్నారా అని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ సాగర్ బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. గత ప్రభుత్వంలో ఇటువంటి ఎన్నో సంఘటనలు జరిగిన మేం అధికారంలోకి వస్తే ప్రశాంత పాలమూరు, స్వేచ్ఛాయుత పాలమూరు అనే నినాదంతో గత ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చి ఇప్పుడు మరిచినట్లు ఉందని బీసీ సమాజ్ భావిస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అంటేనే ప్రశ్నించడం కాబట్టి నిన్న పాలమూరులో వర్ధ భాస్కర్ ముదిరాజ్ పై సామాజిక మధ్యమంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నాడనే నేపంతోనే పోలీసులు బైండోవర్ చేసి ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని, భవిష్యత్తులో ఏ బి సి నాయకులపై ఇబ్బందులకు గురిచేసిన బీసీ సమాజ్ చూస్తూ ఊరుకోదని, ఎక్కడ బీసీలకు అన్యాయం జరిగిన బీసీ సమాజ్ ప్రశ్నిస్తుందని శ్రీనివాస్ సాగర్ అన్నారు

## నావిక దళంలో ఉద్యోగం పొందిన శ్రీహరికి ఘన సన్మానం



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అల్లపాడు గ్రామంలో రామయ్య డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అల్లపాడు గ్రామానికి చెందిన శ్రీహరికి శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో ఉద్యోగం సాధించిన శ్రీహరి చిన్న వయసులోనే జాతీయస్థాయిలో ఉన్నతమైన ఉద్యోగం సాధించాలని పట్టుదలతో చదివానని అన్నారు. ఇందుకు కారణం రామయ్య డిఫెన్స్ అకాడమీ వారు ప్రత్యేక ప్రోత్సహించి విద్యాపరంగా ఉద్యోగ పరంగా అన్ని విధాలుగా సహకారం అందించారని అన్నారు. అందుకు రామయ్య డిఫెన్స్ అకాడమీ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంలో గ్రామ మాజీ సర్పంచ్ ఈరన్న గౌడ్ మాట్లాడుతూ మా వెనుకబడ్డ అల్లపాడు గ్రామం నుంచి జాతీయస్థాయిలో నావిక దళంలో ఉన్నతమైన ఉద్యోగం సాధించిన శ్రీహరికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఇలాంటివారిని గ్రామ నిరుద్యోగులు ఆదర్శంగా తీసుకొని అల్లపాడు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామయ్య డిఫెన్స్ అకాడమీ వారు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ఈరన్న గౌడ్, ప్రతాప్ గౌడ్, ఫిల్డ్ అసిస్టెంట్, శ్రీధర్ గౌడ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ పోరాట ఫలితమే హాస్టల్ విద్యార్థుల మెచ్చర్జీలు పెంపు

**పాలమూరు మేజర్ న్యూస్ :** కెవిపిఎస్, విద్యార్థి సంఘాల పోరాట ఫలితంగా హాస్టల్ విద్యార్థుల ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల మెస్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, మాణిక్యం రాజు, ఎం కురుమయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3 -7 తరగతుల విద్యార్థులకు 380 రూపాయలు, 8- 10 తరగతి విద్యార్థులకు 44%ూ%రూపాయలు, ఇంటర్ నుంచి పీజీ పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు 600 రూపాయలు పెంచిందన్నారు. పెరిగే ధరల కనుగుణంగా పెంచలేదని తెలిపారు . మూడు నుంచి ఏడు తరగతి లకు కాస్మోటిక్ చార్జీలు 175, 8 నుంచి 10 తరగతి వరకు 275 రూపాయలకు పెంచడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాట మార్గం తప్ప ఇంకొకటి లేదని వారు అన్నారు. గత ప్రభుత్వ పదేళ్ల కాలంలో నుంచి విద్యార్థుల మెస్చార్జీలు పెంచలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కొంతమేరకైనా విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, మెస్ చార్జీలు పెంచడం హర్షనీయమని ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీసాయి స్కూల్‌లో దీపావళి సంబరాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ లో నర్సరీ,యల్ కె జీ, యు కె జీ విద్యార్థులు మరియు టీచర్లు దీపావళి సందర్భంగా లక్ష్మీదేవి చిత్రపటానికి పూజలు చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి టీచర్ లు విద్యార్థులకు బాణాల పేర్లను తెలుపుటకు నమూనాలు తయారు చేసి చూపించారు. టపాసులు కాల్చి ముందస్తు దీపావళి వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సాయిలీల, ప్రిన్సిపాల్ బాలప్ప టీచర్లుఅమీనా, హెచ్.నర్సింహా, సుమ, శ్రావణి, మాధవి, అనసూయ, ఉమ, లక్కిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు.



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నూతన అదనపు కలెక్టర్ రెవెన్యూ గా బాధ్యతలు స్వీకరించిన జి. వెంకటేశ్వర్లు ను బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కలిసి ఎమ్మార్పీఎస్ నాయకులు అభినందనలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ మొక్కను ఇచ్చిన సన్మానం చేశారుసామాన్య ప్రజలకు అండగా ఉంటూ జిల్లా అభివృద్ధికి తోడు పడతారని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త కోళ్ల వెంకటేష్ మాదిగ ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటర్ సభ్యులుఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి



**కృష్ణ మేజర్ న్యూస్ :** పెరటి కోళ్ల పెంపకంతో మహిళలు అదనపు ఆదాయంతో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని ఏపీఎం బస్వరాజు , మండల అధికారులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మహిళా సమైఖ్య ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు 50 మంది లబ్ధిదారులకు వెయ్యి పేరటి కొళ్లను పంపిణీ చేశారు. పేదలకు ఆర్థికంగా చేయూత అందించాలనే లక్ష్యంతో పెరటి కోళ్లను ప్రభుత్వం మహిళల సంఘాల ద్వారా సభ్యులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జానయ్య, ఏపీఎం బస్వరాజు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మారెమ్మ, మండల సమైక్య అకౌంటెంట్ అశ్విని, మహేందర్, వివో ఏ లు, శంకరమ్మ ,లక్ష్మి ,కృష్ణ, లింగప్ప లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఒత్తిడితోనే విద్యుత్ ఛార్జీలు పెంచకుండా వెనక్కి తగ్గిన ప్రభుత్వం

### - మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచాలని ప్రతిపాదన తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ అధినేతలు కేసిఆర్, కేటీఆర్ ఒత్తిడితోనే ప్రభుత్వం వెనక్కి తగ్గిందని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. విద్యుత్ ఛార్జీలుపెంచకుండా వొత్తిడితెచ్చి విజయము సాధించడంతో బుధవారం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యములో పట్టణంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతు రుణాలు మాఫీ చేయకుండా సాకులు చెప్పి తప్పించుకుంటుందన్నారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ మాట తప్పారని పేర్కొన్నారు. రైతులకు రైతు భరోసా ఇవ్వడం లేదని,రైతు చనిపోతే కనీసం రైతు భీమా ఇవ్వలేదని విమర్శించారు. హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న వారిపై పోలీస్ లతో బెదిరిస్తున్నారని వాపోయారు. ప్రతిపక్షం నేతలు చెప్తున్న విషయాలను పరిగణలోకి తీసికోవాలని, అడిగిన వాళ్లపై బెదిరింపులకు దిగడం మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు శివరాజ్, దేవేందర్ రెడ్డి, కరుణాకర్ గౌడ్, కొండా లక్ష్మయ్య, ఆంజనేయులు, అహ్మదుద్దీన్ పాల్గొన్నారు.

## ఎంఎస్‌దోని బాక్స్ క్రికెట్ స్టేడియం ప్రారంభించిన ఎంపి అరుణ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో యాదగిరి రోడ్డులో మాజీ కౌన్సిలర్లు సుజాత కృష్ణ కుమారులు కార్తిక్,ఓంకార్ నిర్వహిస్తున్న దోని బాక్స్ క్రికెట్ స్టేడియాన్ని బుధవారం పాలమూరు ఎంపి డికే అరుణ ప్రారంబించారు. ఆమె మాట్లాడుతూ క్రీడలు మనిషికి ఎంతో ఉపకరిస్తాయని అన్నారు. మానసిక శారీరక దారుఢ్యం పెంచడమే కాకుండా ప్రశాంత జీవనాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ స్టేడియంలో ప్రత్యేక శిక్షణ పొంది మంచి క్రికెటర్లుగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు నాగు రావు నామాజీ,కే. రతాంగ్ పాండు రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు సత్య యాదవ్,లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్,జిల్లా కార్యదర్శి రఘురామయ్య గౌడ్,సుజాత కృష్ణ,ఆధప్ప,గోపాల్ యాదవ్,వై.నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ కేంద్రానికి పోటెత్తిన పత్తి గరిష్టంగా రూ.7496 పలికిన క్వింటాలు పత్తి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడిగండ్ల వద్ద సీసీఐ సెంటర్ కు పత్తి పోటెత్తుతోంది. తెల్ల బంగారాన్ని విక్రయించేందుకు రైతులు వాహనాలతో క్యూలు కట్టారు. బుధవారం గరిష్టంగా పత్తి క్వింటాలుకు రూ.7496 పలికినట్లు మార్కెట్ సెక్రటరీ చంద్రశేఖర్ తెలిపారు. రైతులు ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని, సీసీఐ సెంటర్ లో మద్దతు ధర పొందాలని సూచించారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ

### - నూతనంగా ఎన్నికైన సిడిసి చైర్మన్, మార్కెట్ చైర్మన్ లకు మత్స్యకారుల సన్మానం



**కొత్తకోట మేజర్ న్యూస్ :** రాష్ట్ర మత్స్య కార్మికుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ , ఉమ్మడి జిల్లా సిడిసి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కులవృత్తులను ప్రోత్సహించేలా మత్స్య కార్మికుల జీవనోపాదులు పెంపొందించడంలో భాగంగా బుధవారం కొత్తకోట మండల పరిధిలోని అమడబకుల, రామకృష్ణాపురం, నిరాశి పల్లి గ్రామాల్లోని చెరువుల్లో ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత చేప పిల్లల సీడ్ ను కాంగ్రెస్ మండల ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో జిల్లా మత్స్య శాఖ అధికారులు చేప సిడును విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామాలే పట్టణాలకు పట్టుకొమ్మలు అన్నట్టుగా గ్రామాల్లోని మత్స్యకారులు అభివృద్ధి సాధించడం కోసం ఉచిత చేప పిల్లల సీడ్ విడుదల చేసినట్లుగా పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సిడిసి చైర్మన్ పాపయ్య గారి చంద్రశేఖర్ రెడ్డిని , మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లే పాగు ప్రశాంత్ ను మండల మత్సశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కేట్ కమిటీ చైర్మన్ పల్లే ఫాగు ప్రశాంత్, సిడిసి చైర్మన్ గొల్ల బాబు, పట్టణ అధ్యక్ష్యులు పోతుల పల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షులు నాగారపు బీచుపల్లి యాదవ్, పరశురాం, ఫిషర్ మ్యాన్ సంద వెంకటేష్, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రంగస్వామి , అమడబాకుల, రామకృష్ణ పురం, మిరాశీ పల్లి గ్రామ మత్స్యకారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానుల తోపాటు మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల కాలంలోనే ప్రాజెక్టులు పూర్తి చేశామనడం సిగ్గుచేటు..

### - కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీల హాయంలో అభివృద్ధి జరగలేదు అనడం విడ్డూరం

### - పార్టీ మారి పక్కలో చేరినమాజీ ఎంపీ రావుల సమాధానం చెప్పాలి.



**వనపర్తి ప్రతినిది మేజర్ న్యూస్ :** కేవలం 10 సంవత్సరాలు మాత్రమే తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రాజెక్టులు తామె నిర్మించామని చెప్పడం సిగ్గుచేటు అని ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత తెలుగుదేశం కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో అభివృద్ధి జరగలేదు అనడం బిఆర్ఎస్ నాయకుల అవివేకమని ఆయన అన్నారు ఇటీవల పార్టీ మారి పక్కలో చేరిన మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి అందుకు సమాధానం చెప్పాలని ఆయన సూచించారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ అధికారం నిర్వహించిన రైతాంగ ప్రజా నిరసన కార్యక్రమానికి హాజరైన హరీష్ రావు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు బుధవారం ఎమ్మెల్యే మెగా రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన ఆ ముగ్గురు ఒక్కటేకేవలం పట్టుమని పదేళ్లు అధికారంలో ఉన్న బీ ఆర్ ఎస్ పార్టీ ప్రాజెక్టులను పూర్తి చేసిందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు వ్యాఖ్యానించారు మంగళవారం వనపర్తి లో నిర్వహించిన రైతు ధర్నా కార్యక్రమంలో నాయకులు మాట్లాడిన మాట తీరుపై ఎమ్మెల్యే మండిపడ్డారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభించి కోట్ల ప్రజాధనాన్ని దండుకున్నారే తప్ప ప్రాజెక్టు నేటికీ పూర్తి కాలేదని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అన్న చందంగా మారిందని ఆయన ఎద్దేవ చేశారు ప్రభుత్వ హయాంలో నిర్మించిన కల్వకుర్తి ఎత్తిపోతల బీమా నెట్టెంపాడు లాంటి అనేక ప్రాజెక్టులు అన్నదాతలకు ఆసరాగా నిలుస్తున్నాయని పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం పనులు మాత్రం నేటికీ ప్రశ్నార్ధకంగానే మిగిలి ఉన్నాయని ఆయన విమర్శించారు పదేళ్ల కాలంలో రైతు రుణమాఫీ చేయని నాయకులు నేడు 10 నెలల్లో రుణమాఫీపై గగ్గోలు పెట్టడం వారి కుచ్చిత బుద్ధికి నిదర్శనం అన్నారు రైతుబంధు పేరున రైతులకు సబ్సిడీపై వచ్చే స్పింకులర్లు, డ్రిప్పు పైపులు, రోటవేటర్, కల్టివేటర్, మోటర్లు, వేరుశనగ వరి ఇతర విత్తనాల ధరలను ఆకాశానికి అంటించి రైతులను నిలువునా నడ్డి విరిసింది %దీ=హా% ప్రభుత్వం కాదా అని ఆయన ప్రశ్నించారు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసిన గుత్తేదారులకు వందల కోట్ల బిల్లులు బకాయి పెట్టిన ప్రబుద్ధులు నేడు సుద్దపూస కబుర్లు చెప్పడం దౌర్భాగ్యం అన్నారు కేవలం ఎన్నికల స్టంట్ కోసం తాత్కాలిక పేపర్లను పుట్టించి చూపి ప్రజలను మోసం చేశారే తప్ప వాటికి సంబంధించిన పూర్తిస్థాయి అనుమతులు గాని నిధులు గాని ఇప్పటివరకు కేటాయించలేదని ఎమ్మెల్యే అన్నారు పదేళ్లు పాలనలో ఉండి ప్లాట్లు కోల్పోయిన వారికి న్యాయం చేయలేని నాయకుడు నేడు ఒక్కరోజులోనే న్యాయం చేసి చూపే వాడిని అని చెప్పడం ఆయన మోసపూరిత మాటలకు అద్దం పడుతుందన్నారు ఆ ముగ్గురు ఒక్కటే వనపర్తి నియోజకవర్గంలో శాసనసభ్యులుగా పని చేసిన రావుల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లెల్ల చిన్నారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిలు ముగ్గురు ఒకటేనని మంగళవారం నిర్వహించిన ప్రజా ధర్నా సభ సాక్షిగా నిరూపితమైందని ఎమ్మెల్యే పేర్కొన్నారు సభలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రసంగించే క్రమంలో వనపర్తి నియోజకవర్గంలో పలు అంశాలపై చిన్నారెడ్డి మాట్లాడడం లేదని మౌనం వహిస్తున్నారని ఇప్పటికైనా మాట్లాడాలని బాహాటంగా చెప్పడం వారి లోపాయకారి సంబంధాలను బయటపెట్టిందని ఆయన అన్నారు సభలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రసంగించే సమయంలో పదేళ్లు పాలించిన %దీ=హా% అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల హాయంలో అభివృద్ధి జరగలేదని ప్రసంగించి తెలుగుదేశం పార్టీ తరఫున రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన రావుల చంద్రశేఖర్ రెడ్డి నవ్వుతూ కూర్చోవడం లోని ఆంతర్యం ఏమిటో ప్రజలకు వివరించాలన్నారు మద్యం మాంసపు విందులు పెట్టి ప్రజలను క్రూఢీకరించినంత మాత్రాన ప్రజల మన్ననలు పొందలేరని ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై పూర్తి నమ్మకం ఉన్నందునే మిమ్మల్ని ఇంటికి పంపించారని ప్రభుత్వ హామీలను అమలు చేయడంలో ఒకరితో చెప్పించుకునే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదని అన్నారు

## వనపర్తి ఎక్సైజ్ అధికారి ప్రభు వినయ్ సస్పెండ్

### - రాచాల యుగేందర్ ఫిర్యాదులతో స్పందించిన ఎక్షైజ్ కమిషనర్ శ్రీధర్



**వనపర్తి ప్రతినిధి మేజర్న్యూస్ :** ఏట్టకేలకువనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ ని సస్పెండ్ చేస్తూ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు.వివరాల్లోకి వెళితే ప్రభు వినయ్ కుమార్ గత 4 నెలల నుంచి విధులకు హాజరు కాకుండా, హాజరు రిజిస్టర్ మరియు ఫైళ్లను ఇంటివద్దకే తెప్పించుకుని సంతకాలు చేస్తూ జీతం తీసుకుంటున్నాడని, సర్వీస్ రిజిస్టరులో పుట్టినతేదీ మార్చుకుని, చట్టవిరుద్ధంగా సర్వీస్ పొడిగించుకోవటంతో పాటు సీనియారిటీ లిస్టులో అక్రమాలకు పాల్పడ్డారని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ వనపర్తి జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమిషనర్ మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ గారికి ఫిర్యాదు చేయడంతో ప్రభు వినయ్ అవినీతి అక్రమాలపై అక్రమాలపై విచారణ జరిపిన అధికారులు అతనిని బుదవారం సస్పెండ్ చేశారు. తన ఫిర్యాదుపై స్పందించి ప్రభు వినయ్ ను సస్పెండ్ చేసిన ప్రభుత్వానికి ఈ సందర్భంగా రాచాల కృతజ్ఞతలు తెలిపారు.

